ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 09, మార్చి 2023 16 పేజీలు




## సీఎం కేసీఆర్ పాలనలోనే మహిళలకు మహర్దశ

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

9లో...



# ఆయుష్మాన్‌తో ఆరోగ్యం

**ఖమ్మం వైద్య విభాగం, ప్రభాతవార్త :** ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ పథకం కింద తెల్లరేషన్ కార్డు (ఫుడ్ సెక్యూరిటీ కార్డు) కలిగిన ప్రతి ఒక్కరికీ రూ. 5 లక్షల వరకు కార్పోరేట్ స్థాయిలో ఉచిత వైద్య సేవలు పొందడానికి కేంద్ర,, రాష్ట్ర ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నాయి. రాష్ట్రంలోని ఆరోగ్యశ్రీ కింద రూ. 2 లక్షల వరకు వైద్య ఖర్చులు ఇచ్చేవారు. ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ విలీనంతో మరో రూ. 3 లక్షల వరకు లాభం చేకూరనుంది. ఆహార భద్రతా కార్డు నెంబర్‌తో ఆయుష్మాన్ భారత్‌కు అనుసంధానం చేస్తారు. ఆధార్ కార్డు, గతంలో రేషన్ కార్డుకు అనుసంధానం చేసిన ఫోన్ నెంబర్ చెబితే ఓటిపి ద్వారా పొందుపర్చుతారు. ఏప్రిల్ నెలలో ఈ ఆయుష్మాన్ భారత్ కార్డులను అందజేయనున్నారు. దేశంలో ఎక్కడైనా ఆయుష్మాన్ భారత్ సేవలు పొందవచ్చు.

- రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు
- క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలి
- 31 వరకు ఈ కేవైసీకి అవకాశం





ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ కార్డు కలిగి ఉంటే దేశంలోని ఏ ప్రాంతంలోనైనా ఉచిత వైద్య సేవలు పొందడానికి అనుకూలంగా పొందుపరిచారు. కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ వేర్వేరుగా కార్డులు అందజేస్తారు. దీంతో ఈ పథకం ద్వారా 1665 రకాల వ్యాధులకు చికిత్స చేయనున్నారు. ప్రధానంగా మోకాలు చిప్ప మార్పిడి, కిడ్నీ, గుండె మార్పిడి, కాలేయ వ్యాధులతో పాటు చాలా రకాల వ్యాధులకు శస్త్ర చికిత్సలు చేసుకునే వీలు కల్పించారు. పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ కార్డు పొందేందుకు అర్హులు. ఈ నెల 31 వరకు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ప్రత్యేక కేంద్రం వద్ద ఆరోగ్య మిత్ర, ఆరోగ్యశ్రీ సిబ్బంది అందుబాటులో ఉంటారు. వ్యక్తి తప్పనిసరిగా శిబిరం వద్దకు వెళితే ఫోటో తీసుకుని

2లో..




## చివరి ఆయకట్టుకూ.. సాగునీరు

- యాసంగికి సాగునీటి సరఫరా ప్రణాళికాబద్ధంగా ఉండాలి
- నిరంతరం యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశంలో మంత్రి పువ్వాడ

ఖమ్మం, మార్చి8 ప్రభాతవార్త: నీటిపారుదల శాఖ అధికారులు చిట్టచివరి ఆయకట్టుకు సాగునీరు అందేలా పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. బుధవారం ఐడీఓసీలోని సమావేశ మందిరంలో నీటిపారుదల, వ్యవసాయ, విద్యుత్ శాఖల అధికారులతో యాసంగి (రబీ) సీజన్‌లో సాగునీటి సరఫరాపై జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశాన్ని మంత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుండి పాలేరు రిజర్వాయర్‌లోకి ఇప్పటికే 19 టీఎంసీల నీరు వచ్చినట్లు తెలిపారు. గత యాసంగిలో 1.72 లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా అది ప్రస్తుతం 2.25 లక్షల పై చిలుకుకు పెరిగింది.

16లో...

9లో...



## ఇంటర్ హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోండి

ఇంటర్ విద్యాశాఖ అధికారి రవిబాబు

ఖమ్మం విద్యావిభాగం, మార్చి8 ప్రభాతవార్త: ఈనెల నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు నెట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబుఒకప్రకటనలో తెలిపారు.



## మహిళా ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషం

- జిల్లా కలెక్టర్ అనుదీప్

16లో...



నివాళ్లర్పించిన ఎమ్మెల్యే కందాళ, నేతలు

15లో...

సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా సీనియర్ నాయకులు

## రాయల మృతి

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :** సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా సీనియర్ నాయకులు, పిండిప్రోలు గ్రామ సర్పంచ్ రాయల నాగేశ్వరరావు(74) బుధవారం గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. రాయల నాగేశ్వరరావు పిండిప్రోలు గ్రామ సర్పంచ్‌గా నాలుగు పర్యాయాలు పనిచేశారు. 1973 నుంచి పార్టీ కార్యకర్తగా పని చేస్తూ ప్రజామన్నలు పొందిన నాయకుడిగా ఎదిగారు. నిత్యం ప్రజలతో కలిసి మెలిసి పనిచేస్తూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారు. ఆయన మృతికి స్థానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డితో పాటు ఇతర నేతలు నివాళ్లర్పించారు.



## మహిళలు అన్నిరంగాలలో రాణించాలి

- పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- అలరించిన జబర్దస్త్ టీం సభ్యులు

8లో...

# చివరి ఆయకట్టుకూ సాగునీరు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రస్తుత యాసంగికి సాగునీటి సరఫరాకి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేయాలన్నారు. నాగార్జున సాగర్‌లో తగినంత నీరు ఉందని, అవసరం మేరు నీటి సరఫరా ఉంటుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. హెడ్ ఎండ్‌లో ఉన్న రైతులు, చివరి ఆయకట్టు రైతుకు నీరు చేరేలా సహకారం అందించాలని, నీటిపారుదల అధికారులకు ఈ విషయమై సహకరించాలని, ఈ దిశగా రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. అదేవిధంగా నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వారి వారి పరధిలో క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ చురుకుగా ఉండాలని, ఏ సమస్య ఎదురైనా పరిష్కరించే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు. ప్రస్తుత యాసంగికి అవసరమైన తడి సరిగ్గా జరగట్లేదని, రైతుల నుండి ఆందోళనలు వస్తున్నట్లు పేర్కొన్నారు. సిఈ క్షేత్ర పరధిలో చివరి ఆయకట్టు వరకు పర్యటించి సమస్యలు అవగతం చేసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన అన్నారు. పాలేరుకు వచ్చిన నీరు దామాషా ప్రకారం సత్తుపల్లి చివరి ఆయకట్టుకు అందేలా చూడాలన్నారు. చివరి ఆయకట్టుకు నీరందించే బాధ్యతను ఈఈ వెంకటేశ్వరరావు (9705877963) కి అప్పగించినట్లు మంత్రి తెలిపారు. అనంతరం జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ మాట్లాడుతూ.. అధికారుల మధ్య సమన్వయ లోపం వల్ల నీరు సమృద్ధిగా ఉన్న రైతులు ఇబ్బందులు పడుతున్నారని, మొత్తం ఆయకట్టును కాపాడాలన్నారు. రైతులు ప్రభుత్వం మీద నమ్మకంతో పంటలు వేశారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. పంపిణీ లోపాన్ని సరిదిద్దే చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ.. యూనిట్ అధికారిగా సిఈ కి బాధ్యత ఉందన్నారు. సిఈ జిల్లాను సమన్వయం చేయాలన్నారు. ఇంజనీర్లు కాల్వల వెంబడి పర్యటించి తనిఖీలు చేస్తూ, రైతులు ఆందోళన చేస్తే విషయాన్ని అవగాహన చేయాలని, నీరు ఎప్పుడు వస్తుంది. ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేయాలని, ఏఈ, డిఈ స్థాయి నుండే బాధ్యతగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఎక్కువ రోజులు ఆయకట్టును తడిపితే అయ్యే నష్టం గురించి వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ రెండు నెలలు అప్రమత్తంగా ఉండాలని, రైతులను సంప్రదించి ఎక్కడ సమస్య ఉంటే అక్కడే పరిష్కరంచాలని అన్నారు. లష్కర్ల కొరత ఉన్నందున విఆర్ఏలను విధుల్లో ఏర్పాటు చేస్తామని, చివరి ఆయకట్టు రైతులకు నష్టం కలుగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ.. నీటిపారుదల శాఖలో పెద్దసంఖ్యలో సిబ్బంది ఉన్నట్లు, శాఖలో సమన్వయ లోపం





తలెత్తకుండా చూడాలని అన్నారు. పాలేరు రిజర్వాయర్ నుంచి చివరి ఆయకట్టుకు నీరు అందే క్రమంలో తరుగును ముందే తీసి మిగతా నీటిని పంపిణీ చేయాలని తెలిపారు. రైతులు ఎంతో వ్యయప్రయాసాల కోర్చి సాగు చేస్తారని, పంటకు నీరు రాకపోతే నష్టపోతారని, సైంటిఫిక్‌గా నీటిని కేటాయించాలని అన్నారు. సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. నీటి కేటాయింపుల్లో నాగార్జున సాగర్ ఒప్పంద రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. నాగార్జున సాగర్ నుండి వచ్చిన నీటిలో పై ప్రాంతాలకు ఎన్ని టీఎంసీలు, చివరి ఆయకట్టు ప్రాంతాలకు ఎన్ని టీఎంసీల వాడారో తెలపాలన్నారు. రెండవ పంట కొరకు కేవలం 8 టీఎంసీల నీరు మాత్రమే చివరి ఆయకట్టుకు ఇచ్చారని, వారాబంది దామాషా ప్రకారం చేపట్టడం లేదని ఆయన అన్నారు. నాగార్జున సాగర్‌లో 519 అడుగుల నీరు ఉన్నప్పుడే నీటికి ఇబ్బందులు రాలేదని, ఇప్పుడు 557 అడుగులు ఉండగా సాగునీటికి ఇబ్బందులు ఎందుకని అన్నారు. సాగునీటి అధికారుల వైఫల్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వారాబంది అన్ని ప్రాంతాలకు దామాషా ప్రకారం పంచాలని తెలిపారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వరరావు, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శంకర్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, ట్రాన్స్‌కో ఎస్ఈ సురేందర్, మిషన్ భగీరథ ఈఈ పుష్పలత, నీటి పారుదల, విద్యుత్‌శాఖల ఇంజనీర్లు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యం... ఇంటికి సౌభాగ్యం

## ఆరోగ్య మేళాను సద్వినియోగం చేసుకోవాలి

## మహిళా దినోత్సవ వేడుకలలో కలెక్టర్ కృష్ణ ఆదిత్య



**ఏటూర్‌నాగారం, మార్చి 08,ప్రభాతవార్త:** మహిళల ఆరోగ్యమే ఇంటికి సౌభాగ్యమని ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య మేళా కార్యక్రమాన్ని బుధవారం ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆధిత్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కోసం ఆరోగ్య మహిళా క్లీనిక్ ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహిస్తుందని కలెక్టర్ కృష్ణ ఆధిత్య అన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో అందించే సేవలు డయాగ్నోస్టిక్స్, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, సూక్ష్మ పోషక లోపాలు, ఇంటర్నల్ ఇన్‌పెక్షన్స్, కుటుంబ నియంత్రణ, ఋతు సమస్యలు, మెనోపాస్, లైంగిక వ్యాధులు, అధిక శరీర బరువు తదితర సమస్యలపై మహిళల కోసం ప్రత్యేకంగా వైద్య నిపుణులచే అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వారంలో ఒక రోజు మంగళవారం వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి 365 రోజులు సేవలందించబడుతాయని తెలిపారు. అన్ని వయసులగల మహిళలకు ఎనిమిది రకాల సర్వీస్ ప్యాకేజీలు అందుబాటులో ఉంటాయని అన్నారు. అనంతరం ఆకులవారి ఘన్‌పూర్‌లోగల ఆరోగ్య ఉప కేంద్రాన్ని ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించారు. అనంతరం పీవో అంకిత్ మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏమైనా సమస్యలున్నట్లయితే హెల్త్ డెస్క్ ములుగు జిల్లా ప్రధాన వైద్యశాలకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా. అప్పయ్య, జిల్లా జెడ్పి కో ఆప్షన్ మెంబర్ వలియాబీ సలీం, ఎంపిపి అంతంటి విజయ నాగరాజు, ఎంపిటీసీ గుడ్ల శ్రీలత దేవేందర్, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, స్టేట్ ఆరోగ్య మహిళా ప్రోగ్రాం అధికారి డా. పృధ్వి, వైద్యాధికారులు డా. వెంకటేశ్వరరావు, డా. సుమలతలు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్‌తో ఆరోగ్యం

(మొదటి పేజీ తరువాయి..)

వివరాలను నమోదు చేస్తారు. రాష్ట్రంలో ఎక్కడి నుండైనా నమోదు చేసుకోవచ్చు. దగ్గరలో ఉన్న ఆరోగ్య మిత్ర లేదా సిఎస్‌సీ కేంద్రాల్లో, ఆరోగ్యశ్రీ ఎం ప్యానెల్ ఉన్న ప్రతి ఒక్క ఆసుపత్రి వద్దకు రేషన్, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్లు తీసుకెళ్లి చెబితే నమోదు చేస్తారు. వీటిపై అవగాహన లేకపోవడంతో ప్రజలు పథకాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు.

# సమానహక్కు ఉద్యమంలా కొనసాగాలి

## ఎంపి మాలోతు కవిత, కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, మార్చి08, ప్రభాతవార్త:** మహిళల భాగస్వామ్యం పెంచేందుకు సమానహక్కు ఉద్యమంలా కొనసాగిస్తేనే తప్ప తగినన్యాయం చేకూరదని మహబూబాద్‌పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత అన్నారు. బుధవారం ఐడిఓసి సమావేశమందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ శశాంక,ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావులతో కలసి ఎంపి కవిత పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ..సమానహక్కు ప్రకటించినా పొందలేకపోతున్నామనే భావన మహిళల్లో ఉండిపోయిందని ఉద్యమంలా కొనసాగిస్తేనే భాగస్వామ్యాన్ని అందుకోగలుగుతామన్నారు. ప్రతి మహిళలకు ఆత్మస్థైర్యం పెంపొందించేది విద్య అని విద్యతోనే ఏదైనా సాదించగలుగుతామన్నారు. ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. తల్లి,తండ్రి, గురువ, దైవం అని సరోజినినాయుడు, ఝాన్సీ రుద్రమ్మ, చాకలి ఐలమ్మ వంటి మహిళలే కాక పూర్ణ వంటి మహిళ కూడా ఎవరెస్టును అధిరోహించి మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించారన్నారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ.. మహిళల స్థితిగతులు మెరుగయ్యాయని ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుంటూ తోటి మహిళలను ఎదిగేలా చూడాలన్నారు. మహిళల సేవలు ఎనలేనివని, సమాజంలో రాణిస్తున్నామంటే మహిళలే కారణమన్నారు. కలెక్టర్ కె.శశాంక మాట్లాడుతూ.. జిల్లాలో మహిళల భాగస్వామ్యమే ఎక్కువగా ఉందన్నారు. మంత్రిగా, పార్లమెంట్ సభ్యురాలిగా, జెడ్పీచైర్‌పర్సన్‌గా, ప్రజాప్రతినిధులుగా ఉన్నారని అన్నిరంగాల్లో పోటీపడడం సంతోషకరంగా ఉందన్నారు. 16మంది ఎంపిపిలు ఉండగా అందులో 12మంది మహిళలే ఉన్నారని, 16జెడ్పీటీసీలు ఉండగా 11మంది మహిళలే అని, 461మంది సర్పంచ్‌లు ఉండగా 265మంది మహిళలే అని, 191ఎంపిటీసీలకు 116మంది మహిళలేనని, ఉద్యోగాలలో కూడా 30శాతం మహిళలే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డేవిడ్, సీఈవో రమాదేవి, నాగవాణి,స్వప్న, ఛత్రునాయక్, వరలక్ష్మి, తహశీల్దారు నాగభవాని తదితరులు పాల్గొన్నారు.

# అన్నిరంగాల్లో ముందంజలో ఉన్న మహిళలు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** మహిళలు శక్తివంతమైనవారని, వారు అన్నిరంగాల్లో ముందంజలో ఉన్నారని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మహిళలను కొనియాడారు. అంతర్జాతీయ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ, గ్రామీణ అభివృద్ధిశాఖ, మున్సిపల్‌శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని భ్రమరాంబ ఫంక్షన్‌హాల్ లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యతో కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. మహిళలు చాలా శక్తివంతమైన వారని, వారు అన్నిరంగాల్లో ముందంజలో ఉన్నారని, రాణి రుద్రమదేవి వంటి నాయకురాలు పరిపాలించిన గడ్డ మనదని, మహిళలకు కావాల్సిన అవకాశాలను మన ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఈసందర్భంగా మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, ఆసరాపెన్షన్లు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, అవన్నీ కొనసాగే విధంగా చర్యలు చేపడుతుందన్నారు. జనగామ జిల్లా అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కోట్లరూపాయలను మంజూరు చేసిందన్నారు. కార్యక్రమానికి మహిళలందరు పెద్దఎత్తున పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల్లో చాలా ప్రతిభ ఉంటుందని వారు ఏరంగంలోనైనా అభివృద్ధి సాధించగలరని కొనియాడారు. వారందరికి ఎటువంటి సమస్యనైనా పరిష్కరించగలరని తెలిపారు. మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో రాణిస్తున్నారన్నారు. రాష్ట్ర ఉమెన్స్ కమిషన్ మెంబర్ గద్దల పద్మ మాట్లాడుతూ మహిళలకు ఎలాంటి అవసరాలు, సమస్యలు వచ్చినా రాష్ట్ర మహిళా కమిషన్ టోల్‌ఫ్రీ నంబర్ 9490555533ను సంప్రదించాలని ఆమె కోరారు. వేడుకల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, స్టాండింగ్ కమిటీ చైర్మన్ పద్మజరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ రాంప్రసాద్, ఎంపీపీ కళింగరాజు, వైస్‌చైర్మన్, ఎంపీపీ కొమురవెల్లి కీర్తన, చైర్‌పర్సన్ బాల్దె పద్మ, మాజీ కౌన్సిలర్ బండపద్మ, కౌన్సిలర్ అనిత, కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ భిక్షపతి, జిల్లా మహిళా అధికారులు జయంతి, డిడబ్ల్యుం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కృష్ణప్రియ, జిల్లా సీఈవో వసంత, డీఎస్‌వో రోజారాణి, డీఎం సివిల్ సప్లయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని నేడు ప్రతి రంగంలో మహిళలు ఎంతగానో రాణిస్తున్నారని ఇల్లెందు ఎమ్మెల్యే బణోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళా శక్తి సమాజంలో ఎంతో గొప్పదని అన్నారు. మహిళలు ఓర్పు, సహనం, ప్రేమానురాగాలను పంచుతూ ధాతృత్వాన్ని చాటుతున్నారని అన్నారు. మొన్నటి వరకు



ఇంటికే పరిమితమైన మహిళామనులు నేడు అన్ని రంగాల్లో రాణిస్తూ పురుషులకు ధీటాగా ముందుకు సాగుతున్నారని అన్నారు. ఎంతో మంది మహిళలు సమాజంలో ఎదురవుతున్న ఒడిదుడుకులను ఎదుర్కొంటు ముందుకు సాగుతున్నారని వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి మహిళ ముందుకు సాగాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తుందని తెలిపారు. అదే విధంగా



మెప్మా ఆధ్వర్యంలో స్థానిక ఆరోవార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేను మెప్మాసిబ్బంది ఘనంగా స్వాగతం పలికి శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు స్త్రీ నిధి రుణాలను అందిస్తూ ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు కృషి చేస్తుందని అన్నారు.

మున్సిపాలిటీ ఆధ్వర్యంలో..

మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఇల్లెందు పురపాలక కార్యాలయంలో మున్సిపల్ వివిధ విభాగాల్లో పనిచేసే మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళల గొప్పతనాన్ని వివరించారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా రాణించాలని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు. మహిళలు పురుషులకు ఏమాత్రం తీసిపోకుండా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ముందకు వెళ్లేందుక తెలంగాణ సర్కారు అన్ని విధిలా సహకరిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా మనులకు మహిళాదినోత్సవం శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ కమిషనర్ యాకూబ్‌పావళి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

13వ వార్డులో ఘనంగా మహిళా దినోత్సవం..

పట్టణంలోని 13వ వార్డులో మహిళా



దినోత్సవంను పురస్కరించుకుని దండు సారయ్య(సారయ్య)చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఇల్లెందు ఎమ్మెల్యే భాణోతు హరిప్రియ హరిసింగ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేడుకలకు విచ్చేసిన మహిళలకు ఇల్లెందు మున్సిపల్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లరావు చీరే-సారెలను అందజేసి మహిళను సత్కరించారు. ఈ అనంతరం కేక్‌ను కట్ చేసి సంబురాలు జరిపారు కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ కటకం పద్మావతి, ఎలమందల వీణ, వార రవి, కోఆప్షన్ సభ్యులు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుండేలా కృషి చేద్దాం : సండ్ర

**సత్తుపల్లి, మార్చి 08, ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాలలో ముందుండేలా ప్రతి ఒక్కరం కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా దినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మీ ప్రసన్న పంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. సత్తుపల్లి మున్సిపాలిటి అభివృద్ధికి రూ. 100 కోట్లు అనే అంశంపై చిరు ధాన్యాలతో రూపొందించిన చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళల సాధికారత కోసం ఇన్ని సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన సీఎం కేసీఆర్ చిత్ర పటానికి ఈ



సందర్భంగా మహిళలు పూలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ మహిళా దినోత్సవం గురించి వివరించారు. అందుకు న్యూయార్క్‌ల చేపట్టిన ఉద్యమం మహిళల హక్కుల కోసం పోరాడిన తీరును వివరించారు.అనంతరం సత్తుపల్లి పట్టణం మరియు మండల పరిధిలో ప్రభుత్వ పలు ప్రభుత్వ శాఖలలో సేవలందిస్తున్న మహిళలతో మున్సిపల్ కమిషనర్ కోడూరి సుజాత,, కౌన్సిలర్‌లు ,మండల ఎంపీపి దొడ్డా హైమావతి



శంకర్‌రావు, సర్పంచ్‌లు , ఎంపీటీసీలను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించారు. శ్రీనిధి సంఘంలో రుణం పొంది ప్రమాద వశాత్తు మరణించిన వల్లెపు స్వాతి కుటుంబానికి రూ. 2లక్షలు, షేక్. హుస్సేన్ బీ రూ. 60 వేల విలువైన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. స్వయం సహాయక సంఘాలకు మంజూరైన వడ్డీలేని రుణాలలు రూ. 4.67 విలువైన చెక్కులను అందజేశారు.

## హాత్ సే హాత్ జూడో యాత్రను విజయవంతం చేయండి: గోపాలరెడ్డి

**కామేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:** హాత్ సే హాత్ జూడో యాత్రను విజయవంతంగా నిర్వహించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. పాతలింగాల గ్రామంలో బుధవారం యాత్రపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో గోపాల్‌రెడ్డి ప్రసంగించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలో ఈ నెల 12 నుంచి ఏప్రిల్ 6 వరకు యాత్ర నిర్వహించి ముచ్చర్లలో భారీ బహిరంగ సభతో యాత్ర ముగుస్తుందన్నారు. గడప గడపకు వెళ్ళి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, రెడబోతు గోపిరెడ్డి, దమ్మాలపాటి సత్యనారాయణ, రాంరెడ్డి జగన్నాధ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, దేవుండ్ల రామకృష్ణ, ముక్తి సాంబశివరావు, చల్ల మల్లయ్య, వరికోళ్ళ సైదులు, సర్పంచ్‌లు మాలోత్ రాంచందర్ నాయక్, బాలు నాయక్,కిన్నెర నాగయ్య, గుజ్జర్లపూడి రాంబాబు, లక్కు నాయక్, కోల వెంకటేశ్వర్లు,నల్లమోతు వెంకటనర్సయ్య, సిరిపురపు కోటయ్య, లింగయ్య, రమేష్, బత్తుల కృష్ణ మాలోత్ భావ్‌సింగ్, ఆలోత్ శివ,పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ సంబురాలు

**కామేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:** బర్లగూడెం గ్రామంలో బుధవారం కోలాహలంగా నిర్వహించిన హోలీ సంబురాలలో బర్లగూడెం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బానోత్ ఈరునాయక్ పాల్గొన్నారు. స్వగ్రామంలో



గ్రామస్తులు, యువకులతో కలిసి హోలీ సంబురాలను జరుపుకొన్నారు. ప్రజలు ప్రతి పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని, ఐక్యంగా ఉండి సంబురాలు జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో శంకర్‌నాయక్, బాబు నాయక్, భద్రు, లెనిన్‌కుమార్, కుమార్, భాస్కర్, కళ్యాణ్, కిషోర్ పాల్గొన్నారు.

### నేడు ఎమ్మెల్యే హరిప్రియనాయక్ పర్యటన

ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ గురువారం మండలంలో పర్యటించనున్నారు కామేపల్లిలో,గోవింద్రాలలో ,మద్దుపల్లిలో సీసీ రోడ్డు, ముచ్చెర్లలో సీసీ రోడ్డు, మధ్యాహ్నం 1గంటకు జాస్తిపల్లిలో సీసీ రోడ్డ పనులకు శంకుస్థాపనలు చేసి ప్రారంభిస్తారని పంచాయితీరాజ్ శాఖ ఏఈ వాసు బుధవారం తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**టేకులపల్లి (ఇల్లెందు), ప్రభాతవార్త :** టేకులపల్లి మండలం దాస్‌తండాలో చేపల వేటకు వెళ్లి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. దాస్‌తండాకు చెందిన మాలోత్ జగ్యా (38) మరికొందరు సమీప చెరువులోకి చేపల వేటకు వెళ్లారు. విద్యుత్తు తీగల సహాయంతో చేపలు పట్టేందుకు ప్రయత్నం చేయగా, విద్యుత్ షాక్‌తో జగ్యా మృతి చెందినట్లు తెలిసింది. ఆయనతో పాటు వెళ్లిన మరికొందరు పరారైనట్లు తెలిసింది. టేకులపల్లి పోలీసులు విచారణ చేపట్టారు.



## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండలంలోని దాసుతండా గ్రామ సమీపంలోని పోలం వద్ద విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. టేకులపల్లి ఎస్సై రమణరెడ్డి కథనం ప్రకారం దాసుతండా గ్రామానికి చెందిన మాలోత్ జగ్యా (46)తన పోలానికి నీటిని పెట్టుటకు వెళ్లి విద్యుత్ మోటర్ వద్ద అమర్చిన తీగలు తగలి అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య లక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి ముగ్గురు పిల్లలు కలరు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కామేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:** మండలం కొత్త లింగాల, ముచ్చర్ల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో గురువారం ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు 33కెవి ఖమ్మం నుండి కొత్త లింగాల, ఖమ్మం 33కెవి లైన్‌లో రిపేర్, చెట్లు కొమ్మలు కొదుతున్నందున ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు కరెంటు సరఫరా సింగిల్ ఫేస్ మాత్రమే ఉంటుందని కొత్త లింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు బుధవారం తెలిపారు.ఈ లైన్‌లో 3ఫేస్‌లలో కరెంటు ఉండదని,ఫీడర్లు, కొత్త లింగాల టౌన్, పాతలింగాల, గోవింద్రాల, పండితాపురం, ముచ్చర్ల టౌన్, మద్దుల పల్లి, సాతానిగూడెం, బాసిత్‌నగర్ బంజార, జాస్తిపల్లి ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## అంగన్ వాడి టీచర్ ఉపేంద్రమ్మకు అవార్డు

**కామేపల్లి :** హరిజనవాడ అంగన్ వాడి టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మకు ఉత్తమ అవార్డును బుధవారం ఖమ్మం టీటీడీసీలో డిస్ట్రిక్ ఉమెన్ అండ్ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్, దిశ ఉమెన్స్ చైల్డ్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ పౌండేషన్ వారు సంయుక్తంగా ఉమెన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును ఆమెకు అందజేశారు.జిల్లా జడ్జి డాక్టర్ టి.శ్రీనివాసరావు, దిశ పౌండేషన్ ఛైర్మన్ గాజుల శ్రీనివాసరావు, అధ్యక్షురాలు మణి, సీఎంవో రాజశేఖర్, బాల కార్మికుల విభాగం పీడీ డాక్టర్ లావణ్య, విజయలక్ష్మీ, సాయి, సంగీత, టి.సుందర్ మెమెంటో, ప్రశంసపత్రాన్ని అందజేసి అభినందించి సేవలను కొనియాడారు. ఉపేంద్రమ్మకు అవార్డు రావడం పట్ల సీడీపీవో నారపరాజు దయామణి, సూపర్‌వైజర్లు వి.లలితమ్మ, బి.వెంకటమ్మ, ఎం.పార్వతి, అధికారులు, సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్‌లు, తల్లులు, గర్భిణీలు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు,మండల అధికారులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.ఉపేంద్రమ్మ అంగన్వాడీ కేంద్రానికి విలువైన స్థలాన్ని వితరణగా అందించటం, కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడం, నిర్దేశించిన లక్ష్యాల సాధనకు కృషి చేయడం, మెరుగైన సేవలను అందించారు.






## బ్రిలియంట్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

సారపాక ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక బ్రిలియంట్ హైస్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో కాలేజ్ అండ్ పాఠశాలలోని ఉపాధ్యాయులకు శాలువాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎన్ఆర్ మాట్లాడుతూ.. సమాజం ఉన్నత స్థితికి చేరాలంటే స్త్రీల యొక్క భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రతి మగవాడు ఎదుగుదలకు ఒక స్త్రీ ఎంతో ముఖ్యమని తెలియజేశారు. మనదేశంలో ప్రతి పనికి ఆడదే ఆధారం అనేదానికి అర్థంగా చెల్లి, అక్క, అమ్మ, వదిన, భార్య అన్ని రకాలుగా మన ఇంట్లో మహాలక్ష్మిగా ఉంటూ మనకి అన్ని రకాలుగా చేదోడు వాదోడుగా ఉంటుందని కొనియాడారు. ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొని ఉత్సాహంగా ఆటలు, పాటలు, డాన్సులతో అలరించారు.

## సృష్టికి మూలం మహిళ

### -ఏబ్లాక్ అధ్యక్షులు బొలిశెట్టి రంగరావు

భద్రాచలం ప్రభాతవార్త:



సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య ఆశీస్సులతో జిల్లా కాంగ్రెస్ నాయకులు తరుణ్‌మిత్ర ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఏబ్లాక్ అధ్యక్షులు బొలిశెట్టి రంగారావు పాల్గొని డాక్టర్ పిన్నింటి కమల రాజశేఖర్, పాకాల లక్ష్మి దుర్గప్రసాద్, నండూరి అనురాధ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బొలిశెట్టి రంగారావు మాట్లాడుతూ.. సృష్టికి మూలం మహిళ, సన్మాన గ్రహీతలు అయినటువంటి మహిళా మణులు సమాజ సేవలో వారికి వారే సాటి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మహిళాలకు పెద్దపీట వేయడంలో ముందు ఉంటుంది. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన తరుణ్ మిత్రకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. సన్మాన గ్రహీతలు మాటాడు తూ.. మా సేవలను గుర్తించి మాకు సన్మానం ఏర్పాటు చేసినందుకు ధన్యవాదములు, ప్రతి మహిళ ఆదిశక్తి స్వరూపము, ప్రతి ఒక్కరు మహిళలను తమ కుటుంబీకులుగా భావించి స్వేచ్ఛ సమానత్వంగా జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ పల్లంటి ప్రవీణ్‌కుమార్, కొప్పుల శేఖర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటీసీని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మహిళా దినోత్సవ సందర్భంగా జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలతను క్యాంప్ కార్యాలయంలో బుధవారం టిఆర్ఎస్ నాయకులు చుక్కపల్లి బాలాజీ, బిట్ర సాయిబాబా, తిరుపతి, ఏసోబులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడంలో జడ్పిటిసి శ్రీలత కృషి అభినందనీయమని ఆమె నాయకత్వంలో పార్టీలో పనిచేయడం ఆనందంగా ఉందని పేర్కొంటూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు కామిరెడ్డి రామకొండరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శ్రామిక మహిళా దినోత్సవ వేడుకలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

113వ అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పీఓడబ్ల్యు ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండల కృష్ణసాగర్ గ్రామపంచాయతీ పరిధిలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దగోని ఆదిలక్ష్మి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా సున్నం భూలక్ష్మి ప్రధాన వక్తగా ప్రసంగించారు. పీఓడబ్ల్యు జాతీయ కమిఈ పిలుపులో భాగంగా ఆదివాసీ, దళిత శ్రామిక మహిళలు హిందూ ఉన్నదా బ్రాహ్మణీయ భావజాలానికి వ్యతిరేకంగా మహిళలు పోరాడాలని పిలుపునిచ్చారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక మనువాద రాజ్యాంగాన్ని అమలులోకి తేవాలని చూస్తున్నారని, బీజేపీ పాలకులు కార్పొరేట్ కంపెనీలతో మిలాకత్



అయ్యి అటవీ సంపదను భూములను ఖనిజాలను కొల్లగొట్టాలని చూస్తున్నారని, అటవీ సంరక్షణ నియమాలు 2022, తెచ్చి ఆదివాసీ చట్టాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారన్నారు. ఈ నియమాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఆదివాసీ మహిళలు తెగింపు పోరాటాలకు సిద్ధపడాలని, దళిత మహిళలు ప్రగతిశీల శక్తులు, విప్లవ కారులు ఆదివాసీలకు మద్దతుగా నిలవాలని ఆమె పిలుపుని చ్చారు. అంతర్జాతీయ మహిళా శ్రామిక పోరాటంలో ఆదివాసీ మహిళలు భాగస్వాములుగా ఉంటారని ఆమె తెలిపారు. 250 మందితో జరిగిన ఈ సదస్సులో పీఓడబ్ల్యు నాయకురాలు కురుసం సుజాత, బండ్ల మునెమ్మ, కొడిమి రాధ, పర్షిక రమణ, కొమరం భద్రమ్మ, కుంజమని, కందిమల్ల లక్ష్మి, బి.పద్మరాజేశ్వరి, కడారి సుత్తమ్మ, సోడే సీతక్క, కొండ్రు ఎర్రక్క తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య పోరాటాల ద్వారా సమాన హక్కులు సాధించుకుందాం -సీఐటీయూ

చర్ల, ప్రభాతవార్త :

ఐక్య పోరాటాల ద్వారా మహిళలు సమాన హక్కులు సాధించుకోవడం కోసం కృషి చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి శ్రామిక మహిళా, జిల్లా కన్వీనర్ జీ.పద్మ, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ సభ్యురాలు డీ.లక్ష్మి పిలుపునిచ్చారు. చర్ల మండల కమిటీల ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి పీ.సమ్మక్క అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ .. సమాజంలో మహిళల పట్ల వివక్షత రోజురోజుకు పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు ఇంట బయట శ్రమ దోపిడీకి, ఆర్థిక దోపిడికి, సామాజిక దోపిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజేపీ పాలనలో మహిళలపై అత్యాచారాలు, మహిళలపై హింస పెరిగిందని ఆరోపించారు. రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్కే సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ యజమాని ననవీన్ మాట్లాడుతూ .. శ్రామిక మహిళా పోరాడాలని అండగా ఉంటామని తెలిపారు. మహిళల శ్రమ లేకుండా సమాజ ప్రగతి లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, మ్యాజికల్ చైర్ పోటీలు, స్పూర్ లెమన్ గేమ్స్ నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం వివిధ రంగాల్లో పనిచేసిన సీనియర్ కార్మికులకు సీఐటీయూ ఐద్వా ఆధ్వర్యంలో సన్మానం చేశారు. సీనియర్ వ్యవసాయ కార్మికురాలు మహిళ, వ్యవసాయ కార్మిక ఉద్యమాలలో పనిచేసిన గొర్రె నాగరత్నం, సీనియర్ అంగన్‌వాడీ హెల్పర్స్ అండ్ టీచర్స్ శీలం చిట్టెమ్మ, అందే చిట్టెమ్మ, కారం సీతమ్మ, కే.సౌభాగ్యం, పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో గడ్డివాము దగ్ధం

### -సుమారు రూ.4లక్షల ఆస్తినష్టం

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని కే.లక్ష్మీపురం గ్రామం వద్ద బుధవారం ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో గడ్డివాము దగ్ధమవ్వగా సుమారు రూ.4లక్షల ఆస్తినష్టం సంబవించింది. పెద్ద నల్లబెల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్‌రెడ్డి అనే రైతు కే.లక్ష్మీపురం గ్రామం వద్ద సుమారు 40 ట్రాక్టర్ ట్రిప్పులను ఎండు గడ్డిని నిలువ ఉంచాడు. బుధవారం సాయంత్రం ప్రమాదవశాత్తు గడ్డివాము నుండి మంటలు చెలరేగడంతో స్థానికులు గమనించారు. సమాచారాన్ని భద్రాచలంలోని అగ్నిమాపక కేంద్రానికి అందివ్వగా అగ్నిమాపక శకఠం వచ్చి మంటలను అదుపు చేసింది. కానీ నిల్వ ఉంచిన గడ్డి వాము మొత్తం దగ్ధమైంది.

## ఘనంగా ఆరోగ్య మహిళా కార్యక్రమం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ఎంపీ బంజర నందు మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ శ్రీలత మాట్లాడుతూ .. మహిళలందరూ క్యాన్సర్‌కు సంబంధించిన అన్ని రకాల స్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని కోరారు. నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, సెరివికల్ క్యానర్ మొదలైన వాటిని చూపించుకుని సరైన సలహా, సూచనలు పాటించాల్సిందిగా కోరారు. అలాగే ఆరోగ్య మహిళా దినోత్సవం ప్రతి వారం, ప్రతి మంగళవారం పీహెచ్‌సీలో ప్రత్యేకంగా పరీక్షించబడునని, పీహెచ్‌సీ వైద్యాధికారిని డాక్టర్ పీ.స్పందన, డా.లక్ష్మీసాహితి, డా.వకానిక, పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మహిళలకు అడుగడుగునా అవమానాలు

### -బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి

భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్రంలో అడుగడుగున మహిళలను అవమానిస్తున్న అధికార పార్టీకి రానున్న ఎన్నికల్లో మహిళలే బుద్ధి చెప్పాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి అన్నారు. బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా భద్రాచలం పట్టణంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా డాక్టర్లను, ఆసుపత్రి మహిళా సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, అధికార పార్టీ నాయకులు అడుగడుగునా మహిళలను అవమాన పరుస్తున్నారని, రాష్ట్రంలో ఎక్కడయినా మహిళలపై దాడులు జరిగితే ఆ దాడుల వెనుక అధికార పార్టీ నాయకులే ఉంటున్నారని అన్నారు. అధికార పార్టీ మమిళా ప్రజాప్రతినిధులు సైతం అవమానాలు ఎదుర్కొన్న సంఘటనలు మన జిల్లాలో ఉన్నాయని, ఇటీవల జరిగిన మెడికల్ విద్యార్థి సంఘటనపై కనీస స్పందన కరువైదందని అన్నారు. ఒక పక్క ప్రధానమంత్రి నరేంద్రమోడీ మహిళలకు అత్యంత గౌరవం, ప్రాధాన్యత ఇస్తుంటే తెలంగాణ రాష్ట్రం భద్రత ఇవ్వలేని పరిస్థితులు ఉండటం సిగ్గు చేటని, రాష్ట్రపతి ద్రౌపతితో పాటు భారత ప్రభుత్వంలో కీలక శాఖ ఆర్థిక మంత్రి సైతం ఒక మహిళకు అప్పగించడంతో మోడీ మహిళలకు ఎంత ప్రాముఖ్యతను ఇస్తున్నారో అర్థం చేసుకోవచ్చని, రానున్న ఎన్నికల్లో మహిళలకు ప్రాముఖ్యతను ఇస్తున్నారో అర్థం చేసుకోవచ్చని, రానున్న ఎన్నికల్లో మహిళలకు ఇంతటి గౌరవం ఇస్తున్న భారతీయ జనతా పార్టీకి మద్దతు పలికి రానున్న ఎన్నికల్లో అధికార పార్టీకి బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ భద్రాచలం నియోజకవర్గ జాయిర్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్, పట్టణ అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్, కొనిజర్ల ముక్తేశ్వరరావు, ముత్యాల శ్రీనివాసరావు, అల్లాడి వెంకటసుబ్బయ్య, కోశాధికారి వనమా వెంకన్న, ఎస్ఎల్ఎన్ శర్మ, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ సత్యనారాయణ, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పిసి.కేశవ, బీజేవైఎం డివిజన్ నాయకులు ములిశెట్టి నిఖిల్, అన్నం హరీష్, సాయి, లక్ష్మణ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్‌దే అధికారం

*-దండగన్న వ్యవసాయాన్ని పండుగ చేసిన కేసీఆర్ -ఒంగోలు జాతి ఎద్దుల పోటీల ముగింపు సభలో మంత్రి పువ్వాడ*





**సత్తుపల్లి, మార్చి 08, ప్రభాతవార్త:** తెలంగాణలో వచ్చే ఎన్నికలలో మరలా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతందని మూడవ సారి కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. వేంసూరు మండలం, కందుకూరు గ్రామంలో పురాతన దేవాలయమైన శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వాహకులు మందపాటి వెంకటరెడ్డి, సంజీవరెడ్డి,గొర్ల ప్రభాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎద్దుల బండ లాగుడు పోటీలు మరియు రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డి పోటీలను నాలుగు రోజుల పాటు నిర్వహించి ముగింపు రోజైన బుధవారం ముఖ్య అతిధిగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరైనారు. గెలుపొందిన విజేతలకు మంత్రి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అధ్యతన జరిగిన సభలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ రాష్ట్రంలో 6,7 నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో తిరిగి బీఆర్ఎస్ పార్టీనే అధికారం చేపట్టనుందని ఈ సందర్భంగా ఆయన జోష్యం చెప్పారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని దండుగ అని ప్రచారం చేసిన వారు నేడు వివిధ రకాల పంటలు పండించుకొని పండుగ చేసుకుంటున్నారని పువ్వాడ అన్నారు. ప్రజల కోసం అమలు చేసిన సంక్షేమ పధకాలై రైతు బంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మీ, వృద్ధాప్య పింఛన్లు, 24గంటల ఉచిత విద్యుత్ తదితర ఎన్నో పధకాలు నిర్విరామంగా అమలు చేస్తూ రైతుల పక్షిపాతిగా కొనసాగుతున్న దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన అన్నారు. హిటిరో డ్రగ్ అధినేత, రాజ్య సభ సభ్యులు బండి పార్ధసారథిరెడ్డి సౌజన్యంతో కందుకూరులో జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎద్దుల పోటీలు నిర్వహించడం, ఈ ఎద్దుల యొక్క ఖ్యాతిని గౌరవించే విధంగా నిర్వాహకులు ఇక్కడ ఏర్పాట్లు చేయడం చాలా సంతోషకరంగా ఉందని వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రజల మనిషిగా, ప్రజా అభివృద్ధి కార్యక్రమాలను ఎంతో నిబ్బద్దతగా చేపడుతూ ప్రజల మనిషిగా ఉంటూ ఇలాంటి క్రీడా పోటీల కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఏర్పాటు చేయడం మీ అందరి అదృష్టం అని అన్నారు. శ్రీ కృష్ణదేవరాయల కాలంనాటి నుంచి ఒంగోలుజాతి ఎద్దుల పోటీలను నిర్వహిచడం ఇది ఎంతో సాంప్రదాయ బద్దంగా వస్తుందని ఇలాంటి పోటీలు చక్కటి క్రమ శిక్షణతో, క్రబ బద్దతతో నిర్వహించడం అభినందించదగిన విషయంఅని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఒంగోలు జాతి ఎ ద్దుల పోటీలకు ఇస్తున్నటువంటి ప్రైజ్ మని వచ్చే సంవత్సరం నాటికి ఎక్కువగా పెంచడానికి ముందుకు వచ్చిన రాజ్య సభ సభ్యులు బండి పార్ధసారథిరెడ్డిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఒంగోలు జాతి ఎద్దుల పోటీలు, మరియు రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డి పోటీలను పెద్ద ఎత్తన నిర్వహించినందుకు గాను నిర్వాహకులు మందపాటి వెంకటరెడ్డి, గొర్ల సంజీవరెడ్డి, గొర్ల ప్రభాకర్‌రెడ్డి, రాయల సత్యనారాయణలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కమల్ రాజు, గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, డీసీసీబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఎంపిపి పగుట్ల వెంకటేశ్వరరావు, ఆత్మ చైర్మన్‌లు హరికృష్ణారెడ్డి,, వనమా వాసు, బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు పాలవెంకటరెడ్డి, నియోజకవర్గ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు దొడ్డా శంకర్‌రావు, మాధురి మధు, ఏసిపి బొజ్జా రామనుజం, సీఐలు టి.. కరుణాకర్, హెచ్. హనోక్, ఎస్ఐలు రాము, సురేష్ అధికారులు, అనధికారులు, పలు మండలాల నుంచి రైతులు, కార్యర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళా కార్యక్రమం లాంఛనంగా ప్రారంభం



**బోనకల్, మార్చి 8, ప్రభాతవార్త :** బోనకల్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ కార్యక్రమం వైద్యాధికారి డా॥ వి స్రవంతి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా లాంఛనంగా ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మధిర నియోజకవర్గ బోనకల్ ప్రాథమిక కేంద్రంను సెలెక్ట్ చేశారు. ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. 8రకాల సేవలు అందుబాటులో ఉన్నట్లు డా॥ స్రవంతి తెలిపారు. అందులో భాగంగా 57రకాల పరీక్షలు తెలంగాణ డయాగ్నిస్ట్ ద్వారా వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందని, ఈ చేసిన పరీక్షలను పీహెచ్‌సీలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సేవలు ప్రతి మంగళవారం అందుబాటులో ఉంటాయని ఆమె తెలిసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బోనకల్ సర్పంచ్ సైదానాయక్ మాట్లాడుతూ.... మహిళలు అన్ని రంగాల్లో సమానంగా రావాలని ముందుకు ఎదుగుతూ ఉన్నత స్దాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంపీడీవో వేణ/మాదవ్ మాట్లాడుతూ.... మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు ప్రస్తుతం అన్ని రంగాల్లో శరవేగంగా ముందుకు వెలుతున్నారని, అయినా ఇంకా అక్కడకక్కడ కొన్ని అసమానతలు ఉన్నాయని, వాటిని కూడా అధిగమించి భవిస్యత్తులో అన్ని రంగాల్లో సరిసమానంగా పలువురికి ఆదర్శంగా నిలవాలని కోరారు. క్రమంలో ముందుగా డా॥ స్రవంతికి నయా తహశీల్దార్ సంగు శ్వేత, ఏఎన్ఎం నవనీత, తిరుపతమ్మలను శాలువాలతో ఘనంగా సన్మానంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బోడిపూడి వేణుమాదవ్, స్దానిక ఎంపీటీసీ గుగులోతు రమేష్, ఇన్‌చార్జ్ తహశీల్దార్, సంఘ శ్వేత, ఇన్‌చార్జ్, ఎంపీవో సుబ్రహ్మణ్యశాస్త్రీ, ఆర్ఐ గుగులోత్ లక్ష్మణ్, ఇన్‌చార్జ్ సీహెచ్ఓ స్వర్ణమార్తబాయ్, సూపర్‌వైజర్‌లు దానయ్య, రాజ్యలక్ష్మీ, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీలు, డ్వాక్రా మహిళలు గ్రామ దీపికలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పిల్లలమర్రి లేని లోటు పార్టీకి తీవ్రనష్టం

**బోనకల్, మార్చి 8, ప్రభాతవార్త :** పిల్లలమర్రి వెంకటేశర్లు నిబద్ధత కలిగిన ఆరద్య కమ్యూనిస్టు వాదిగా జీవితాంతం జీవించారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కొనియాడారు. మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో అమరజీవి పిల్లలమర్రి వెంకటేశ్వర్లు సంస్మరణ సభ సీపీఎం ముష్టికుంట్ల గ్రామ కమిటీ కన్వీనర్ చొప్పకొరివి వీరభద్రం అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. తొలుత పిల్లలమర్రి వెంకటేశ్వర్లు చిత్రపటానికి తమ్మినేని వీరభద్రం, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, చింతలచెరువు కోటేశ్వరరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ, సీపీఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంస్కరణ సభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.... పిల్లలమర్రి వెంకటేశ్వర్లు కమ్యూనిస్టు సిద్దాంతం పట్ల ఎంతో అవగాహన కలిగిన నాయకుడని కొనియాడారు. రక్తసంబందానికి లేని నిబద్ధత కమ్యూనిస్టులకు ఉంటుందన్నారు. పెట్టుబడిదారి సమాజంలో కృతిమంగా సంబందాలు ఉంటాయన్నారు. కానీ కమ్యూనిస్టు సమాజంలో సంబందాలు దృడంగా ఉంటాయన్నారు. ప్రతి కుటుంబం ఆర్ధిక సంబంధంగా మారిందన్నారు. జీవిత కాలంలో ఏమి సాధించామనేది కీలకమన్నారు. పిల్లలమర్రి జీవితం మనందరికి ఆదర్శమన్నారు. ఆయన ఆదర్శ స్పూర్తితో ముందుకు సాగాలని కోరారు. సమాజాన్ని మార్చాలని అనుకునేవారు పారిపోరని కానీ కొంతమంది తట్టుకోలేక పారిపోతున్నారన్నారు. ప్రస్తుతం రాజకీయాలు మొత్తం డబ్బు చుట్టూ తిరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదాని కుంభకోణం రూ. 17లక్షలు కొట్లని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ముద్దుబిడ్డ ఆదాని అని అన్నారు. కరోనా సమయంలో అన్ని దేశణాలు కరోనాను జయించి ఆర్దికంగా నిలదొక్కుకున్నాయన్నారు. అగ్రరాజ్యాలు ప్రస్తుతం ఆర్దిక సంక్షోభంలో కూరుకుపోయి కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. కమ్యూనిస్టు దేశాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.




## చట్టాల పట్ల మహిళలు అవగాహన పెంచుకోవాలి



**ఎర్రుపాలెం, మార్చి 8, ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మధిర కోర్టు న్యాయమూర్తి డీ ధీరజ్ ఆదేశాల మేరకు మధిర న్యాయ సేవాధికార సంస్ద ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదర్బంగా మధిర కోర్టు న్యాయవాదులు గంధం శ్రీనివాసరావు, కాకాని విజయ్‌కుమార్, పుట్టా శ్రీనివాసరావులు మాట్లాడుతూ.... మహిళలకు రాజ్యాంగం ద్వారా కల్పించబడిన చట్టాలను సద్వినియోగపరచుకోవాలని, ఆ మేరకు అవగాహన కల్పించుకోవాలని సూచనలు చేశారు. అనంతరం ఎంపీపీ దేవరకొండ శిరీషను శాలువాలతో సత్కరించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శీలం కవిత, తహాశీల్దార్ తిరుమలచారి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఐసీడీఎస్ సీడీపీవో కృష్ణశ్రీ, న్యాయ సేవాధికార సంస్ధ అధికారి సూర్యనారయణ, పలువురు మహిళా సర్పంచులు, మహిళా ఎంపీటీసీలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**ఎర్రుపాలెం, మార్చి 8, ప్రభాతవార్త :** స్దానిక టీఆర్ఎస్ పార్టీ ఆసీసు నందు అంతర్జాతీయ మహిళా జయంతి సందరబనంగా మహిళా దినోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి మహిళలకు ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా ప్రజాప్రతినిధులకు మహిళా నాయకులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీపీ దేవరకొండ శిరీషకి సర్పంచ్ ఎర్రమల రేణుకకి, సర్పంచ్ భూక్య నాగమణికి, ఎంపీటీసీ మెండిగుద్దల అప్పమ్మకి మహిళా మండలి అధ్యక్షురాలు పులి శిరీషకి, ప్రధాన కార్యదర్శి తొమ్మండ్రు సరోజినికి, మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పెద్దలు చావా రామకృష్ణ, మండల పార్టీ అద్యక్షులు పంబి సాంబశివరావు, వైసీపీ సురనేని రామకోటేశ్వరరావు, ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు, ఎంపీటీసీ షేక్ మస్తాన్‌వలి, ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్‌బాబు, సర్పంచ్ పురుషోత్తంరాజు, యువజన అధ్యక్షులు కొండేపాటి సాంబశివరావు, గుర్రాలు పుల్లారెడ్డి, షేక్ హుస్సేన్, దేవరకొండ రవి, బుడుగల్ రమేష్, ఇనపనూరు భాస్కర్, బాలరాజు, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

## ఘనంగా హోలీ సంబురాలు

**బోనకల్, మార్చి 8, ప్రభాతవార్త :** గిరిజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం హోలీ సంబురాలను గిరిజనులు సంస్కృతి సాంప్రదాయాలతో శుభాకాంక్షలు తెలియజేసుకుంటు రంగుల పండుగ హోలిని ఘనంగా జరుపుకున్నారు. గిరిజన సంఘం జిల్లా ఉపాద్యక్షులు గుగులోతు పంతులు మాట్లాడుతూ.... సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ ప్రజలందరూ సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవడం ఆనందదాయమని, అందరూ అన్నదమ్ములు వలే ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బానోత్ మాన్య, బానోతు రామదాస్, బానోతు సాదు, బానోత్ శ్రీను, గుగులోతు నరేష్, గుగులోత్ శారద, బానోతు వీరయ్య బానోతు నాగమ్మ, బానోత్ బేబీ, సక్కుబాయి, గుగులోత్ రాములు, బానోతు కృష్ణ, చిట్టెమ్మ పాల్గొన్నారు.

***భద్రాచలం ప్రభాతవార్త:***

భద్రాచలం పట్టణంలో భూ ఆక్రమణలకు పాల్పడుతున్నట్టు సిపిఐ రాష్ట్ర నేత రావులపల్లి రాంప్రసాద్‌పై మావోయిస్టు పార్టీ నాయకులు విమర్శ చేయడం సరైన పద్ధతి కాదని, భద్రాచలం నియోజకవర్గంలో 35 ఏళ్ల రాంప్రసాద్ రాజకీయ జీవితంలో ఏనాడు సెంటు భూమి కూడా ఆక్రమణకు పాల్పడలేదని, మావోయిస్టు పార్టీ నాయకులు వాస్తవాలు అధ్యయనం చేసి ప్రకటనలు ఇవ్వాలని సిపిఐ భద్రాచలం పట్టణ సమితి కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్ అన్నారు. భద్రాచలం పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాల పోరాటం చేసి సుమారు నాలుగు ఐదు కాలనీలు నిర్మించిన గొప్ప చరిత్ర భద్రాద్రి పట్టణంలో సిపిఐకి ఉందని, భద్రాచలం పట్టణంలో జరిగిన ప్రతి ఇళ్ల స్థలాల పోరాటంలో రాంప్రసాద్ చేసిన పోరాటం గొప్పదని, ఏనాడు కూడా ఒక్క సెంటు భూమి కూడా పార్టీ పేరు మీద తీసుకోలేదని అన్నారు. భద్రాచలం పట్టణ శివారులో గిరిజన సంఘాల పేరుతో పట్టా భూములలో వందలాది మంది గిరిజన ప్రజలు భూ పోరాటాం నిర్వహిస్తే ఆ భూమి గల యజమానులు హైకోర్టును ఆశ్రయిస్తే హైకోర్టు ఇచ్చినటువంటి ఆర్డర్ ప్రకారం ప్రభుత్వం అధికార యంత్రాంగం అట్టి గుడిసెలు తొలగిస్తే దానికి సిపిఐ రాంప్రసాద్‌కి మధ్య సంబంధం ఏమిటి అని ప్రశ్నించారు. భద్రాచలం నియోజకవర్గంలో వందలాది ఇండ్ల స్థలాల పోరాటం వందలాది సాగు భూమి పోరాటం నడిపిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందని, ఏనాడు కూడా పట్టా భూముల్లో పోరాటం చేయలేదని ప్రభుత్వ భూముల్లో పోరాటం చేసి, ప్రభుత్వాల మెడలోంచి ప్రజలకు పంపిణీ చేసిన చరిత్ర సిపిఐకి ఉందని అన్నారు. అదేవిధంగా వాసిరెడ్డి దుర్గయ్య, భూ ఆక్రమణకు రాంప్రసాద్ పాల్పడి పట్టా చేసుకున్నట్లు ఆరోపిస్తున్న మావోయిస్టు పార్టీ నాయకులు వాస్తవాలు తెలుసుకుని ఆరోపించాలని అన్నారు. రావులపల్లి రాంప్రసాద్ రాజకీయాల్లోకి వచ్చిన అప్పటినుంచి నేటి వరకు ఆయనకు ఉన్న ఆస్తులపై మావోయిస్టు పార్టీ విచారణ జరిపి వారి తండ్రి నుంచి వారసత్వంగా వచ్చినది పది ఎకరాల వ్యవసాయ భూమి తప్ప మిగతాది ఏదైనా భూమి ఉన్నట్లు మావోయిస్టు పార్టీ నాయకులు నిరూపిస్తే ప్రజలకు పంచడానికి సిపిఐ సిద్ధంగా ఉందని అన్నారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో సీపీఐ పట్టణ నాయకులు బల్ల సాయికుమార్, మారెడ్డి శివాజీ, లంకపల్లి విశ్వనాథ్, హిమాం కాసిం, బత్తుల నరసింహులు, మారెడ్డి గణేష్, కొలిపాక శివ పాల్గొన్నారు.




## పెనగడప పీహెచ్‌సీలో మహిళా దినోత్సవం

*చుంచుపల్లి, మార్చి 8 - ప్రభాతవార్త:*



మండలంలోని పెనగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ఈ సందర్భంగా ప్రారంభించారు. పెనగడప పీహెచ్‌సీలో ఈ కార్యక్రమాన్ని మహిళా దినోతనసవం సందర్భంగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఎంపీడీవో రమేష్ అన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, మొత్తం ఎనిమిది రకాల సమస్యలకు వైద్యం అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నేహా అంబ్రిన్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, సర్పంచ్‌లు కళావతి, జగదాంబ, సిబ్బంది పాల్గొన్నారు.

## మావోయిస్టు పార్టీ ప్రకటనను ఖండిస్తున్నాం: సాబీర్‌పాషా

*కొత్తగూడెం టౌన్, మార్చి 8 - ప్రభాతవార్త:*




భద్రాచలం ప్రాంతంలో వేలాది ఎకరాల సాగుభూములు, పదుల సంఖ్యలో కాలనీలను నిర్మించి పేదలకు భూమి హక్కును సాధించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదేనని, వాస్తవాలను మావోయిస్టు పార్టీ తెలుసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. స్థానిక శేషగిరిభవన్‌లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, జిల్లా సహాయ కార్యదర్శి రావులపల్లి రాంప్రసాద్పై కొంతమంది ఇచ్చిన తప్పుడు సమాచారంతో మావోయిస్టు పార్టీ ప్రకటన చేయడాన్ని సీపీఐ జిల్లా కమిటీతీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. భద్రాచలం పట్టణంలో కొన్ని పట్టా భూముల్లో కొనిన సంఘాల పేరుతోగుడిసెలు వేసుకున్నారని, హైకోర్టు ఉత్తర్వులతో గుడిసెలు ఖాళీ చేయిస్తే దానికి రాంప్రసాద్ కానీ, సీపీఐ కానీ బాధ్యత కాదని ఆయన పేర్కొన్నారు. తన తాత, తండ్రి నుంచి ఆయన కుటుంబానికి నర్సాపురం గ్రామంలో వారి నాన్న గారి నుంచి వారసత్వంగా వచ్చిన పది ఎకరాల వ్యవసాయ సాగుభూమి తప్ప మరెక్కడా సెంటు జాగకూడా లేదని అన్నారు. మావోయిస్టు పార్టీకి తప్పుడు సమాచారం ఇచ్చిన సంఘాల నాయకులు రాంప్రసాద్ ఆక్రమించిన భూములు ఎకనకడ ఉన్నాయో చూపెడితే ఆయన నాయకత్వంలోనే ఆ భూములను పేదలకు పంచుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గుత్తుల సత్యనారాయణ, నరాటి ప్రసాద్, వై.శ్రీనివాస్‌రెడ్డి, కంచర్ల జమలయ్య పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఆర్ - సీడబ్ల్యూఈవో ఆధ్వర్యంలో

*కొత్తగూడెం, మార్చి 8 - ప్రభాతవార్త:*

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఎన్‌హెచ్‌ఆర్ - సీడబ్ల్యూఈవో మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలు వాసుమల్ల రోజా ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. స్త్రీలను గౌరవించడం మన సంప్రదాయమని, మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోసంగి సుజాత, నాగెల్లి శోభారాణి, పార్వతి, మాధవి, పద్మ, పవిత్ర రాజ్, శ్రీలత, దారా సునీత, కొత్త సరస్వతిలు పాల్గొన్నారు.

# పోటీ ప్రపంచంలో మేమున్నామంటున్న మహిళలు

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం, మార్చి 8 - ప్రభాతవార్త:*

ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో మహిళలు సైతం పురుషులతో సరిసమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెంలోని పార్టీ కార్యాలయం వద్ద బుధవారం ఆశా వర్కర్లకు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఘన సత్కారం చేశారు. కొన్ని దశాబ్దాల క్రితం మహిళలను కేవలం వంటింటికే పరిమితం చేశారని, మారుతున్న కాలానికి అనుగుణంగా



పెరుగుతున్న నిత్యావసర ధరల వల్ల ఒక్కరి సంపాదనతో కుటుంబ పోషణ కష్టంగా మారుతోందని, ఈ క్రమంలో మహిళలు సైతం పురుషులకు ధీటుగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాలు చేస్తూ కుటుంబ భారాన్ని సైతం మోస్తున్నారని, మహిళల రిజర్వేషన్ల కోసం బీఆర్ అంబేద్కర్ హిందు కోడ్ బిల్లును ప్రవేశపెడితే కాంగ్రెస్ పార్టీ దాన్ని అడ్డుకున్నందుకు న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో గంగ, నాగమణి, ప్రశాంతి, దేవి, నర్సమ్మ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# డబుల్‌బెడ్‌రూం ఇండ్ల లాటరీలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలి

*కొత్తగూడెం టౌన్, మార్చి 8 - ప్రభాతవార్త:*

డబుల్‌బెడ్‌రూం ఇండ్ల లాటరీలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలని, అనర్హులను తొలగించి అర్హులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శేషగిరిభవన్‌లో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మున్సిపాలిటీలోని ప్రతీ వార్డుకు 20 మంది చొప్పున డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కోసం లాటరీ పద్దతిలో ఎంపిక చేసిన జాబితాలో అవకతవకలు జరిగాయని, అవకతవకలపై విచారణ చేపట్టి తిరిగి అదే వార్డులలో అర్హులైన వారికి ఇళ్లు మంజూరు చేయాలని అన్నారు. మొత్తం 6900 మంది వరకు నిరుపేదలు ఉంటే కేవలం కొద్ది మందికే ఇళ్లు కేటాయించడం సరికాదని అన్నారు.



నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయకుండా చాలా మంది అనర్హులైన వారినే లబ్దిదారులుగా ఎంపిక చేయకుండా చాలా మంది అనర్హులైన వారినే లబ్దిదారులుగా జాబితా ప్రకటించడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ, మాచర్ల రాజకుమారి, బోయిన విజయ్‌కుమార్, సత్యనారాయణ చారీ, నేరెళ్ల సేమైక్య, మునగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# మహిళలకు ఆటల పోటీలు

*కొత్తగూడెం, మార్చి 8 - ప్రభాతవార్త:*

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణికొత్తగూడెం ఏరియా సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. మండలంలోని పెనగడప పంచాయతీ మూలుగూగూడెం గ్రామంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఏరియా జీఎం జక్కం రమేష్ ఆదేశాల మేరకు సింగరేని సేవా అధ్యక్షురాలు



జక్కం వాణిరమేష్ ఆదేశాల మేరకు బుధవారం మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని ఆటల పోటీలను ప్రారంభించారు. గెలుపొందిన వారికి ఈనెల 10వ తేదీన జరిగే వేడుకల్లో బహుమతి ప్రధానం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెనగడప సర్పంచ్ మాలోత్ కళావతి, నిమ్మల రాజు, వీ. వినయ్, కే.నరసింహా, ఎం.రమాదేవి, ఎం.రవి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# హెడ్డాఫీస్‌లో ఘనంగా మహిళా దినోత్సవం

*కొత్తగూడెం, మార్చి 8 - ప్రభాతవార్త:*

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సింగరేణి హెడ్డాఫీస్‌లో ఘనంగా నిర్వహించారు. కార్పోరేట్ ఉమెన్స్ సెల్ కన్వీనర్ కవితా నాయుడు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జీఎం పర్సనల్ కే.బసవయ్య, రిటైర్డ్ ఎంఈవో సరస్వతి బసవయ్యలు పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. జీఎం పర్సనల్ బసవయ్య మాట్లాడుతూ... సృష్టిలో ఆడ, మగ వారి వారి విధులకు తగ్గట్టుగా సమానత్వం కలిగి మహిళామణులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. భారతీయ సంప్రదాయంలో తల్లియే ఆది గురువు అని, పిల్లల ఎదుగుదలకు, సమాజంలో పేరు ప్రతిష్టలకు ముఖ్య కారణం స్త్రీయేనని కొనియాడారు. ఇప్పటి సమాజంలో




అమ్మాయిలు చాలా జాగ్రత్తగా ఉండాలని, ఎంతటి క్లిష్టమైన పరిస్థితులైనా ధైర్యంగా ఎదుర్కోవాలని, విధులు, బాధ్యతలను సమతుల్యం పాటిస్తూ సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. తల్లిదండ్రులు, పిల్లలకు మొదటి గురువులని, పిల్లలకు విద్యాబుద్దులు నేర్పించడంలో తల్లిదండ్రులు తమ పాత్ర పోషించాలని అన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక పోటీలు అందరినీ అలరించాయి. ఈకార్యక్రమంలో డీజీఎం సుమలత, సుజాత, సల్మా, శివకుమార్, కిరణ్మయి, శారద, విజయకుమారి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కేసీఆర్ లక్ష్యం

**- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**

*పాల్వంచ, మార్చి 8 - (ప్రభాతవార్త):* తెలంగాణ రాష్ట్రంలోని మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యం అని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాత ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో పాల్వంచ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. సుమారు రూ.4 కోట్ల వడ్డీలేని రుణాలను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, డీసీసీబీ మేనేజర్ వసుమతి,



డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీపీ మడివి సరస్వతి, సొసైటీ అధ్యక్షుడు కాంపెల్లి కనకేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కిలారు నాగేశ్వరరావు, మహిపతి రామలింగం, మల్లెల శ్రీరాంమూర్తి, పూసల విశ్వనాథం, కాల్వ ప్రకాశరావు, బండి చిన్న వెంకటేశ్వర్లు, కుమ్మరికుంట్ల నాగా, నవభారత్ ఆనందేలు పాల్గొన్నారు.

# సృష్టికి మూలం స్త్రీ... మహిళలను అందరూ గౌరవించాలి

**- టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు**

*సుజాతనగర్, మార్చి 8 - (ప్రభాతవార్త):*



సృష్టికి మూలం స్త్రీ అని... మహిళలను అందరూ గౌరవించాలని టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సుజాతనగర్ పంచాయతీ కార్యాలయంలో , సుజాతనగర్ శివాలయంలో పనిచేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులు చల్లా రాధమ్మ, గుండా రమణలను శాలువలతో సన్మానించి చీరెలు అందించారు. వారి సేవలను కొనియాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో వారికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అత్యున్నత చట్టసభల్లో మహిళలకు ప్రాధాన్యం కల్పించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి రాజశేఖర్, మడిపల్లి శ్రీనివాసులు, గద్దం లక్ష్మణరావు, మండల మైనార్టీ నాయకులు మౌలాసాహెబ్‌లు పాల్గొన్నారు.

# ప్రియదర్శినిలో ఘనంగా మహిళా దినోత్సవం

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 8 - (ప్రభాతవార్త):* అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రియదర్శిని డిగ్రీ, పీజీ కళాశాలలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ కాటేపల్లి నవీన్‌బాబు పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలను అందరూ గౌరవించాలని చెప్పారు. అన్నపురెడ్డిపల్లి ఎస్సై షాహీన్, శారదా విద్యాలయం ప్రిన్సిపాల్ షాలిని, మండ సుబ్బారావులు పాల్గొని మహిళలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఏ సమస్య అయినా పరిష్కారం అవుతుందని అన్నారు. సభ అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్సుయాం పాషా, డైరెక్టర్లు శ్రీరామనేని చలపతిరావు, అధ్యాపకులు మాధురి, భారతి, జ్యోతి పాల్గొన్నారు.




# అంబేద్కర్ సెంటర్‌లో చలివేంద్రం ప్రారంభం

*పాల్వంచ క్రైం, మార్చి 8 - (ప్రభాతవార్త):*



పాల్వంచ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో బెలూన్స్ అన్‌లిమిటెడ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రానిన పాల్వంచ పట్టణ ఎస్సై నరేష్, ఏఎస్సై కస్తూరిలు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మానవ సేవ మాధవ సేవ అని తెలుపుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దరిమెళ్ల మురళీకృష్ణ, లంక వాసుబాబు, సల్మాన్, నారాయణ, కుమార్, రాజు, రామారావులు పాల్గొన్నారు.

# గౌతంపూర్ పంచాయతీ కార్యాలయంలో మహిళా దినోత్సవం

*చుంచుపల్లి, మార్చి 8 - (ప్రభాతవార్త):*



మండలంలోని గౌతంపూర్ పంచాయతీ కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. సర్పంచ్ పొడియం సుజాత ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉప సర్పంచ్ స్రవంతి, వార్డు సభ్యులు విజయ, కో ఆప్షన్ సభ్యులు రాజు, పెద్దలు రవీందర్, క్రాంతి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# అకిట్స్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

*సుజాతనగర్, మార్చి 8 - (ప్రభాతవార్త):* మండలంలోని వేపలగడ్డలో అబ్దుల్‌కలాం ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నాడు మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం ప్రిన్సిపాల్ సీతారాంప్రసాద్ మాట్లాడుతూ... ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అన్నింటా సగం మహిళలేనని అన్నారు. మహిళలు లేకపోతే దేశ అభివృద్ధి లేదని, అలాంటి స్త్రీలను గౌరవించుకునేందుకు మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు, ఏవో శ్రీకాంత్, హెచ్‌వోడీలు బాబురావు, మునీర్, కృష్ణమోహన్, రవికిరణ్, వెంకటేశ్వర్లు, ఉపేందర్, నాగరాణి, రోజా, చైతన్య, సుజాత, రేష్మ, శృతిలు పాల్గొన్నారు.




# కేసీఆర్... పార్టీకి పనిచేసిన వారికి ఒక న్యాయం... మీ కూతురికి ఒక న్యాయమా.?

**- బీజేపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు**




*పాల్వంచ, మార్చి 8 - (ప్రభాతవార్త):* కేసీఆర్ గారు ఉద్యమ కారులకు, పార్టీకి పని చేసిన వారికి ఒక న్యాయం మీ కూతురికి ఒక న్యాయమా... తెలంగాణ ఉద్యమంలో నీతోకష్టపడి నీవు ప్రత్యేక తెలంగాణ కోసం అని స్థాపించిన టీఆర్ఎస్‌కు ఆర్థికంగా రాజకీయంగా పది నుంచి ఇరవై సంవత్సరాలు పనిచేసిన ఈటెల రాజేందర్ మీద రుజువు లేని భూ ఆక్రమణ, ఆరోపణ వస్తే ఆయన్ని తక్షణం మంత్రి పదవి నుంచి పార్టీ నుంచి ఎందుకు తొలగించారని బీజేపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. ఎటువంటి ఆరోపణలు లేని ఆలె నరేంద్రను, రఘునందనరావును, విజయశాంతిని, రావేంద్ర నాయక్, జితేంద్రరెడ్డి, జిట్టా బాలకృష్ణరెడ్డినదలను ఇలా చాలా మంది ఉద్యమకారులను నీ పార్టీ ఎదుగులకు ఎనలేని కృషి చేసిన వారిని ఎందుకు దూరం చేశావని ప్రశ్నించారు. నీ కొడుకు, కూతురు, అల్లుడికి ఎక్కడ అడ్డువస్తారోనని వారిని తొలగించి ఇప్పుడు అందినకాడికి దోచుకుంటున్నారని, నీ కూతురు కవితపై ఎలాంటి యాక్షన్ ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికైనా అర్థం చేసుకోవాలని, బీఆర్ఎస్ పార్టీ కేవలం కేసీఆర్ కుటుంబ పార్టీ అని, ఆ పార్టీ వ్యక్తిగత ప్రయోజనాలకే పనిచేస్తుందని, తపప వారికి ప్రజా ప్రయోజనాలు పట్టవని, ఖచ్చితంగా కేసీఆర్‌కు తెలంగాణ ఉద్యమకారుల శాపం తగులుతుందని అన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవం

*పాల్వంచ, మార్చి 8 - (ప్రభాతవార్త):*



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పాల్వంచ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పాల్వంచ శ్రీ విశ్వసాయి ఆటో మొబైల్స్ వారి ఆధ్వర్యంలో పాల్వంచ మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్ చేతుల మీదుగా మున్సిపాలిటీ పారిశుధ్య మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఆర్యవైశ్య కమిటీ కమ్యూనిటీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవం

*పాల్వంచ, మార్చి 8 - (ప్రభాతవార్త):* పాల్వంచ పట్టణంలోని వంటిల్లు రెస్టారెంట్‌లో శ్రీ వాసవి లక్ష్మీ కిట్టి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దొగుపర్తి సత్యలక్ష్మీ అనే మాతృమూర్తిని సన్మానించారు. పాదపూజ చేశారు. అనంతరం మహిళలకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు. చలువాది రాజ్యలక్ష్మీ, కృష్ణవేణి, బిందు,ఇందిరా, విమల, సౌజన్య, శారద, దీపినత, జూలూరి మణి, సుజాత, తేజ పాల్గొన్నారు.



# కేసీఆర్‌పై బీజేపీ బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

**- రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్న మోడీ**

**- పత్రికా ప్రకటనలో ఎంపీ రవిచంద్ర ఫైర్**

ఖమ్మం ప్రభాతవార్త, మార్చి8 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం టార్గెట్‌గా బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తెరలేపిందని, ఒక్కమాటలో చెప్పాలంటే దేశంలోని విపక్ష పార్టీలను కనుమరుగు చేసేందుకు కుట్రలకు పాల్పడుతోందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దుయ్యబట్టారు. సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవితకు ఈడీ నోటీసులు జారీచేసిన వైనాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కేసీఆర్ నేతృత్వంలో టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్‌గా అవతరించి దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ఎలాగైనా సీఎం కేసీఆర్ కుటుంబాన్ని టార్గెట్ చేసి ఇరుకున పెట్టాలన్న దురాశతోనే సీబీఐ, ఈడీ, ఐటీ వంటి దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వం కారణంగా దర్యాప్తు సంస్థలపై బీజేపీకి నూకలు చెల్లిపోయి ప్రజలెవరూ పట్టించుకోని పరిస్థితుల్లో బీఆర్ఎస్‌కు రాష్ట్రంలోనూ, దేశవ్యాప్తంగా వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేని బీజేపీ కవితమ్మకు నోటీసులు అందించి బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తెరలేపింద న్నారు. రైతులు, మహిళలు, యువత, వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారికి, సబ్బండ వర్గాలకు సమున్నత సంక్షేమ పథకాలు అమలు చేసి దేశంలోనే అద్భుతమైన ప్రగతి సాధిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని సాధ్యమైనంత మేరకు ఇబ్బందులు పెట్టి బీఆర్ఎస్ పార్టీ వైపు మళ్లేలా కుట్రలు పన్నుతోందన్నారు. బీజేపీ విధానాలను ప్రశ్నించేవారిపైనా, వారితో కలిసి రాని ప్రతిపక్ష నాయకులపైనా, బీజేపీ అంటే గిట్టనివారిపై కేసులు మోపుతూ మానసికంగా వేధించాలని



చూస్తోందన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో కవితకు నోటీసులు ఇచ్చినంత మాత్రాన బీఆర్ఎస్ భయపడి పోదన్నారు. 2014 నుంచి సీబీఐ దాడులు ఎదుర్కొన్న సుమారు 124 మంది రాజకీయ నాయకుల్లో 118 మంది విపక్ష పార్టీల నేతలు, వారి కుటుంబ సభ్యులే ఉన్నారంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విపక్షాలపై ఏ విధంగా పగ తీర్చుకుంటుందో దీన్ని బట్టే అర్థమవుతుందన్నారు. ఇందుకు గాను తాజాగా ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా ఉదంతమే ఉదాహరణ అని ఆయన తెలిపారు. గత ఎనిమిదేళ్లుగా ప్రజా సంపదను కార్పొరేట్ల యజమాన్యాలకు అప్పజెప్పు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం దేశాన్ని లూటీ చేస్తుందని అన్నారు. దీంతో దేశ ప్రజలు ప్రధాని మోడీ పాలనపై విసిగి వేసారి పోయారని, ఆదాని వ్యవహారాన్ని పక్కదారి పట్టించేందుకే నోటీసుల అంశం తెరమీదకు తెచ్చి, ఆప్ బీఆర్ఎస్ టార్గెట్‌గా బీజేపీ కుట్రలకు తెగబడుతోందని ఎంపీ రవిచంద్ర ఆరోపించారు.

# మహిళలు అన్నిరంగాలలో రాణించాలి

**-పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

**-ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్న మహిళలు,విద్యార్థినిలు**

**-అలరించిన జబర్దస్త్ టీం సభ్యులు**

అశ్వాపురం,మార్చి08,ప్రభాతవార్త. మహిళలు అన్నిరంగాలలో రాణించాలని ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు,భద్రాద్రికొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ వినీత్ పేర్కొన్నారు.బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పోలీసుల ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని తుక్కారి ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు.కార్య క్రమాన్ని ప్రభుత్వవిప్,ఎస్పీ జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ అమలుచేస్తున్న విప్లవాత్మక కార్యాచరణతో మహిళల అభ్యున్నతికి ఎంతగానో దోహదపడుతున్నాయని,మహిళల భద్రతకు చేపట్టినచర్యలు దేశానికే ఆదర్శంగా వున్నాయని, మహిళల శ్రేయస్సు కోరే నేటినుండి ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రారంభించారని, మహిళలకు వడ్డీలేని 750కోట్ల రుణాలు మంజూరు చేశారని తెలిపారు.జిల్లా ఎస్పీ వినీత్




మాట్లాడుతూ స్త్రీ లేనిదే సృష్టిలేదని,తల్లిగా,చెల్లిగా,భార్యగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే, పురుషులతో సమానంగా పోటీ పడుతున్న మహిళలకు అన్ని రంగాలలో రాణించేందుకు అవకాశాలు కల్పించాలని,స్త్రీ సాధికారిత సాధించినపుడే దేశం పురోభివృద్ధి చెందుతుందని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా ప్రజాప్రతినిధులను,అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత,జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ రాఘవేంద్రరావు,అశ్వాపురం సీఐ సీహెచ్ శ్రీనివాస్,ఎస్సైలు జితేందర్,సురేష్,మహిళా సర్పంచులు,ఎంపీటీసీలు,వార్డుసభ్యులు,అంగన్‌వాడీ టీచర్లు,మండల మహిళా సమాఖ్య సభ్యులు,ఆశా వర్కర్లు,పంచాయతీ సిబ్బంది, మణుగూరు అశ్వాపురం మండలాల ప్రభుత్వ పాఠశాలల,కళాశాలల విద్యార్థినిలు పాల్గొన్నారు.

**ఆటలపోటీలలో సత్తాచాటిన మహిళలు :** అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా పోలీసులుచిట్టిబాబు,,పీఈటీల ఆధ్వర్యంలో మహిళలకు,విద్యార్థినిలకు నిర్వహించిన క్రీడా పోటీలలో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.లెమన్ స్పూన్,మ్యూజికల్ చైర్,టగ్ ఆఫ్ వార్‌లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

**అలరించిన జబర్దస్త్ టీంసభ్యులు :** జబర్దస్త్ టీంసభ్యులు చిట్టిబాబు,ఆనంద్,ఫణిల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 8: మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ మహిళ విభాగం ఆధ్వర్యంలో బుధవారం తొగ్గూడెం గ్రామంలోని సమ్మక్క సారక్క ఆలయం వద్ద అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరై మహిళలందరికి మహిళలందరికి అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మహిళ నాయకురాళ్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో నగర్‌లో ఘనంగా మహిళా దినోత్సవం

ఖమ్మం రూరల్ ప్రభాతవార్త:



మండలం పరిధిలో వరంగల్ క్రాస్ రోడ్‌లోని ఆటోనగర్ కాలనీలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలన్నారు. అనంతరం రోజువారి కూలీ మహిళలను, ఆశా వర్కర్స్, కాలనీ మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మాదాస్ శ్రీనివాస్, కాలనీ మహిళలు ప్రభ, స్రవంతి, సునీత, స్వాతి, బత్తుల పంకజ, కల్వకుంట్ల లత, ఉజ్వల నాగలక్ష్మి, అనసూయ,రమణమ్మ, పాషాబి, మంగమ్మ, ఎస్‌కె అఫ్జల్, వర్తియ రాజేష్, రామాంజనేయులు, వడ్డెబోయిన వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, గార్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మేయర్‌కు ఘన సన్మానం

ఖమ్మం కార్పొరేషన్, మార్చి8 ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ హాజరై మాట్లాడుతూ..ఏ కుటుంబాన్ని కానీ, రాష్ట్రాన్ని, దేశాన్ని ఉన్నత స్థితిలో నిలపడంలో స్త్రీ ప్రధాన భూమిక పోషిస్తుందని అన్నారు. అనంతరం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మేయర్ ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించారు.



## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ఖమ్మం కార్పొరేషన్, మార్చి8 ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను 23వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారిని ప్రోత్సహించడం వలన మరింత అభివృద్ధిని సాధిస్తారని అన్నారు. అనంతరం ఆర్పీ మహేశ్వరి, అంగన్‌వాడి ఆయాలు పార్వతి, పద్మ, శైలజ, సీనియర్ సిటిజన్ నాక్ శిక్షకురాలు కృష్ణవేణిలను శాలువాతో సత్కరించారు.

# సీఎం కేసీఆర్ పాలనలోనే మహిళలకు మహర్దశ

## రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్




ఖమ్మం కార్పొరేషన్, మార్చి 8, ప్రభాతవార్త : సీఎం కేసీఆర్ పాలనలోనే మహిళలకు మహర్దశ వచ్చింది. మహిళల సాధికారత కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నారని, మహిళా దినోత్సవ కానుకగా రాష్ట్రంలో మహిళా ఆరోగ్య పథకాన్ని తీసుకొచ్చారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవంకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి మహిళలకు తినిపించారు. అనంతరం బీలీప్ హాస్పిటల్స్ అధినేత మేడంపూడి రమాజ్యోతి ఆధ్వర్యంలో నాగార్జున పంక్షన్ హాల్‌లో మహిళా దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్త రామదాసు కళాక్షేత్రంలో బ్యాంక్ లింకేజ్ ద్వారా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ రహిత రుణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మహిళల అభివృద్ధితోనే దేశ ప్రగతి, పురోగతి జరుగుతుంది. దేశంలోఎక్కడా లేని విధంగా డ్వాక్రా సంఘాల బలోపేతం మన రాష్ట్రంలోనే జరిగిందన్నారు. స్త్రీనిధి ద్వారా రూ. 18వేల కోట్లు రుణాలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల ఆరోగ్యం కోసం ఆరోగ్య మహిళ, వడ్డీ రహిత రుణాలను అందజేశారు. ఈసందర్భంగా మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... మహిళలు అన్ని రంగాల్లో పురుషుడి కంటే ధీటుగా అన్ని రంగాల్లో విస్తృతంగా నరాణిస్తున్నారని, మహిళలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలకు అన్ని రంగాలలో ఉన్నత స్దానం కల్పించాలరన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలను విడుదల చేస్తూ ఒక గొప్ప కానుక ఇచ్చిందన్నారు. అనంతరం రూ. 750కోట్లు భారీ నిధులను ఆడబిడ్డల కోసం విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, ప్రభుత్వానికి మహిళల తరుపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ నిధులతో రూ. 250కోట్లు పట్టణ ప్రాంతాల మహిళల కోసం కాగా, రూ. 500కోట్లు గ్రామీణ మహిళల కోసమని మంత్రి తెలిపారు. నీ మొత్తం రూ. 750కోట్లు నిదులతో తెలంగాణ రాష్ట్రంలో అటు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్న మహిళా స్వయం సహాయక సంఘాలకు భారీ ఎత్తున లబ్ది చేకూరుతుందన్నారు. ఇప్పటిదాకా గత ప్రభుత్వాలు స్వయం సహాయక సంఘాలకు 10ఏండ్లలో రూ. 21వేల 978కోట్లు రుణాలు ఇస్తే తెలంతగాన రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు 8ఏండ్లలో రాష్ట్రంలో వివిధ బ్యాంకుల ద్వారా రూ. 66వేల 624కోట్లను మహిళా సంఘాలకు రుణాలుగా ఇప్పించడం జరిగిందని మంత్రి వివరించారు. చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తీర్మానాన్ని ఆమోదించి ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి స్వయంగా అందజేశారని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్స్ కోసం తమ పార్టీ ఎంపీలతో సహా కవిత, తాను కూడా అనేక సార్లు పార్లమెంట్‌లో ప్రస్తావించామని తెలిపారు. ఈ నెల 10న దేశ రాజదాని ఢిల్లీలో కవిత చేపట్టనున్న మహిళా రిజర్వేషన్ల దీక్షకు దేశంలోని మహిళలు సంపూర్ణ మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు రుణాలను అందజేశారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖలలో విదులు నిర్వర్తిస్తున్న అధికారులకు పలు రంగాల్లో ఉన్నత స్దానంలో ఉన్న పలువురికి మహిళలకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, సుడా చైర్మన్ విజయ్, ఎఎంసీ చైర్మన్ శ్వేత, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డీఎం అండ్ హెచ్‌వో మాలతి, జడ్పీటీసీ ప్రియాంక, వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్ హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోండి

## - ఇంటర్ విద్యాశాఖ అధికారి రవిబాబు

ఖమ్మం విద్యావిభాగం, మార్చి8 ప్రభాతవార్త: ఈనెల నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు నెట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని కళాశాలల యాజమాన్యాల వారు వీటిని డౌన్‌లోడ్ చేసుకోవాలని, హాల్ టికెట్లలో పొరపాట్లు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. హాల్ టికెట్‌పై ప్రిన్సిపాల్ సంతకం అవసరం లేదని, పరీక్షలకు అనుమతి ఉంటుందని తెలియజేశారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా మనోధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరుకావాలని, ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# స్మార్ట్‌కిడ్జ్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



ఖమ్మం, మార్చి 8 ప్రభాతవార్త: స్థానిక స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బాలల హక్కుల కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి భారతి పాల్గొన్నారు. తొలుత పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి భారతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేటితరం మహిళలు ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటూ ఉన్నతంగా ఎదుగుతున్నారని పేర్కొన్నారు. ఒకప్పుడు ఇంటికే పరిమితమైన అతివలు వివిధ రంగాల్లో తమకంటూ విశిష్టస్థానాన్ని పదిలం చేసుకుంటున్నారని చెప్పారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ. 1913లో ప్రారంభం అయిన మహిళా దినోత్సవం దేశ, విదేశాల్లో మార్చి 8న అంతర్జాతీయంగా వేడుకలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమలో పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాలలో రాణించే సత్తా మహిళలకు ఉంది

## - ప్రముఖ గైనకాలజిస్ట్ వైద్యులు రమాదేవి, రెహనబేగం

## - అవకాశాలను అందిపుచ్చుకోవాలి: గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఝాన్సీరాణి



ఖమ్మం విద్యావిభాగం, మార్చి8 ప్రభాతవార్త: అన్ని రంగాలలో రాణించే సత్తా మహిళలకు ఉందని, చిన్న చిన్న అనారోగ్య సమస్యలకు తలొగ్గకుండా నచ్చిన రంగంలో విజయం సాధించేంత వరకు పట్టువదలొద్దని ప్రముఖ గైనకాలజిస్ట్ వైద్యులు డాక్టర్ రమాదేవి, డాక్టర్ రెహనాబేగం అన్నారు. బుధవారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో జరగిన ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆ కళాశాల ప్రిన్సిపాల్ బోయిన ఝాన్సీ రాణి మాట్లాడుతూ.. మహిళలు ఎందులోనూ తక్కువ కాదని, ప్రతి రంగంలో రాణించే సత్తా ఉందని, వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుని విద్యార్థినులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, దాంతోపాటు మహిళా సాధికారతకు కృషిచేయాలని అన్నారు. ముందుగా ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ధీర జన విజ్ఞాన వేదిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థినులకు శాస్త్రీయతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అతియాబేగం, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థినులు, జనవిజ్ఞాన వేదిక ప్రముఖులు

# ఫాసిస్ట్, మనువాద దాడికి వ్యతిరేకంగా పోరాడుదాం

## పీవోడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ శిరోమణి పిలుపు



ఖమ్మం కార్పొరేషన్, మార్చి 8, ప్రభాతవార్త : నేడు పాసిస్ట్ ప్రమాదం అన్ని రంగాలను, అన్ని వర్గాలను ముంచేత్తుతున్నదని బీజేపీ ప్రభుత్వం కొద్ది మందిగా ఉన్న కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్నదని ప్రగతిశీలా మహిళా సంఘం పీవోడబ్లు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళలపై కేంద్ర ప్రభుత్వం ఆశిస్తూ మనువాద దాడికి వ్యతిరేకంగా పోరాడుదాం అనే పిలుపులో భాగంగా సభను నిర్వహించారు. జిల్లా నాయకురాలు ఇమ్మడి చైతన్య ఈ సభకు అధ్యక్షత వహించారు. ఈ సభలో మహిళా అమరవీరులకు శ్రద్దాంజలి ఘటించారు. ఈ సభకు ముఖ్య వక్తగా హాజరైన సీహెచ్ శిరోమణి హాజరై ప్రసంగిస్తూ,. బీజేపీ ప్రభుత్వం అధికారానికి వచ్చిన తర్వాత అధాని అంబానీల ఆస్తులు ఇబ్బందిగా పెరిగాయని ఏకంగా ప్రపంచ కోటేశ్వరరావు జాబితాలో చేరిపోయారని, వీరు హిండెన్ బర్గ్ నివేదిక ద్వారా అదాని ఆస్తుల భాగోతం దానివలన ఎల్ఐసీ ఎస్బిఐ సంస్థలకు కలిగిన నష్టం చూసామని, అయినా వారిపై మోడీ ప్రభుత్వం ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం అన్యాయమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 14న ప్రేమికుల రోజు సందర్బంగా గో హాగ్ డే కేంద్ర వసు సమర్దత శాఖ బోర్డు పిలుపు ఇవ్వడం సర్వత్రవ్యతిరేకత వెల్లువెత్తడంతో వెనకకు తీసుకోవటం యాద్రుచ్చికం కాదని లవ్ జిహాద్ ఘుర్ వాపసీ హాలాల్ హిజాబ్ పౌరసత్వ చట్టం తదితర పేర్లతో మైనార్టీలపై దాడులకు హత్యలకు బీజేపీ ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం పూనుకుంటున్నారని ఆమె విమర్శించారు. సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు హాజరై ప్రసంగిస్తూ... కేంద్ర ప్రభుత్వం ఆశాస్త్రీయ అమానవీయ విధానాలకు ప్రజాస్వామిక, తోరణాలకు వ్యతిరేకంగా గళం విప్పినందుకే గోవిందు మన్సారే రేదబోల్కర్, గౌరీ లంకేష్ లాంటి ప్రజాస్వామ్య విధానాలను వెలుగులోకి తీసుకొచ్చిన తీస్తా సెతల్వాద్, సంజీవ్ పట్కర్ కాలేజ్ లాంటి వారిని జైలు పాలు చేయటం రానా ఆయగును నేటికి వెంటాడటం దుర్మార్గమని ఆయన విమర్శించారు. ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి టీ ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ.... మన దేశంలో ప్రభుత్వం మతం కలిసిపోయాయని పాసింజర్ లక్షణాలలో ఇదొకటని, హిట్లర్ యూదులను ఊచకోత కోసిన ఘటన, మనదేశంలో కులం పేరుతో మతం పేరుతో జరిగిన జరుగుతున్న మారణకాండను, దళితులపై మైనార్టీలపై జరుగుతున్న దాడులు హత్యలు ఫాసిస్ట్ చర్యలలో బాగమేనని విమర్శించారు. ముంచుకొస్తున్న పాసిస్టు ప్రమాదంపై ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మహిళలు గళం విప్పాలని పడికిలి భిగించాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్పూర్తిగా కేంద్ర ప్రభుత్వ మతోన్మాదం మనువాద విధానాల వ్యతిరేకంగా సంఘటిత, సమైక్య ఉద్యమానికి నడిపించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బందెల లలిత, ఇస్లావత్ స్వాతి, గుడి చుట్టూ వసుమతి, షేక్ షాను, ఇమ్మడి చైతన్య, అనసూర్య, సుగుణమ్మ, తోట సరోజిని, కె లక్ష్మి, వనిత, గుడుచుట్టు మమత, రెంటాల రూప, కవిత, రాంబాబయి తదితరులు పాల్గొన్నారు.




# మహిళలు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి

**-అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో మణుగూరుఏరియా జీఎం డి.రాంచందర్**



మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 8: అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా ఇల్లందు క్లబ్ నందు నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అమ్మ అనే పదం చాల పవిత్రమైందని, అమ్మకు ఎంతో విశిష్టత ఉందని, అందరూ విశిష్టత కాపాడుకుంటూనే మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారన్నారు. ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నారని అన్నారు. స్వశక్తితో మరింత పురోగమించాలని ఆయన ఆకాంక్షించారు. తొలుత సింగరేణి స్కూల్ హెడ్మాస్టర్ ఈజీఎస్ స్వరూపారాణి, మణుగూరు మున్సిపాలిటీ స్వీపర్ సీహెచ్ కనకమ్మలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, షాకీరా, అనిత, రాజేంద్రప్రసాద్, పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వర్‌రావు, టీబీ అవినాష్, జాన్ వెస్లీ, ఎండీ యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా సభ్యుల సామాజిక సేవలు అభినందనీయం

**-మణుగూరు ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి**

మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 8:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సేవా సభ్యుల సామాజిక సేవలు అభినందనీయమని ఏరియా సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి అఅన్నారు. ఆమె బుధవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా సంతోష్‌నగర్ నందు బాలవెలుగు పాఠశాల విద్యార్థులకు ప్రవేశ పరీక్షలకు ఆర్థిక సహాయం, బియ్యం అందజేసి మాట్లాడారు. ఏరియాలో సేవా సభ్యుల సమాజిక సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని, వారి కుటుంబ సభ్యులు కూడా వారిని అంతగా ప్రోత్సహించడం సంతోషంగా ఉందన్నారు. తొలుత సేవా కార్యదర్శి షాకీరాను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, టీబీజీకేఎస్ డిప్యూటి జనరల్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, ఇల్లందు లేడీస్ క్లబ్ కార్యదర్శి డి.అనిత, బి.కవిత, పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, అవినాష్, జాన్‌వెస్లీ, జమీలా భేగం, సంధ్యరాణి, సత్యవతి, స్రవంతి, శోభ, కుమారి, లక్ష్మీ, మాధురి, విజయ, ఖతర్, బి.జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దానధర్మ ట్రస్టు రాధ సేవలు అభినందనీయం

**-లయన్స్ క్లబ్ మైక్రో క్యాబినెట్ డిస్ట్రిక్ట్ చైర్మన్ పిల్లారిశెట్టి హరిబాబు**

మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 8: దానధర్మ ట్రస్టు నిర్వాహకురాలు గంటా రాధ సేవలు అభినందనీయమని లయన్స్ క్లబ్ మైక్రో క్యాబినెట్ డిస్ట్రిక్ట్ చైర్మన్ పిల్లారిశెట్టి హరిబాబు అన్నారు. ఆయన మంగళవారం రాత్రి అన్నారం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. మూరుమూల గ్రామాల్లో దానధర్మ ట్రస్టు ఆధ్వర్యంలో రాధ సేవలు మరింత విస్తరించాలన్నారు. గోదావరి వరదలు సమయంలో ప్రమాదాన్ని సైతం లెక్క చేయకుండా ఆహారాన్ని పంపిణీ చేసిన మహిళ రాధ అన్నారు. ఈ ప్రాంతంలో ఆమె చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. తొలుత మహిళా దినోత్సవం సందర్భంగా పలువురు మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంజు చంద్రమోహన్, కుడితిపూడి వెంకటేశ్వరరావు, గంటా రమేష్, సర్పంచ్ బట్ట సత్యనారాయణ, ప్రముఖ న్యాయవాది కందిమల్ల నర్సింహారావు, డాక్టర్ శేఖర్, జర్నలిస్టులు దామల్ల వెంకన్న, పూజారి చందు, ట్రస్ట్ సభ్యులు రజినీ, సరోజినీ, మంజులు, సంధ్య, మంగ, నర్సమ్మ, శ్యామల, లక్ష్మీ, హైమావతి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



## మహిళాసంఘాలకు రాయితీ పావలా వడ్డీ

కరకగూడెం,(ప్రభాతవార్త): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం నుండి విడుదలైన పావలా వడ్డీ రాయితీ సొమ్ము 2018,19,20 సంవత్సరాలకు గాను మండలంలోని 41 సంఘాలకు 2 లక్షల 62 వేల రూ.డీఆర్డీవో ఆదేశానుసారం బుధవారం కరకగూడెం మండలం కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ప్రోసీడింగ్స్‌ను ఎంపీపీ రేగా కాళిక,సమత్‌భట్టుపల్లి సర్పంచ్ పొలెబోయిన శ్రీవాణి చేతులమీదుగా అందజేశారు.అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా సంఘాలకు ఐకేపీ కార్యాలయంలో సత్ప్రవర్తనతో పనిచేసిన వివోఎలకు,గ్రామ సంఘాలకు అవార్డులు ప్రధానం చేసిన ఏపిఎం త్రిగుణ,సీసీ ముత్యాలు,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీలో కుమ్ములాటలు

అశ్వాపురం,మార్చి08,(ప్రభాతవార్త): బీఆర్ఎస్ పార్టీలో స్థానిక నాయకుల మధ్య కుమ్ములాటలు మొదలయ్యాయి. ఇది ప్రారంభం మాత్రమేనని మున్ముందు మా తఢాఖా ఏంటో చూపిస్తామని హెచ్చరికలు సైతం జారీచేశారు. వివరాల్లోకెళితే.. బుధవారం మండలపరిధిలోని పాములపల్లి నుండి కుమ్మరిగూడెంవరకు సుమారు 47లక్షల రూపాయల అంచనాతో నిర్మిస్తున్న బీటీరోడ్డు నిర్మాణపనులను ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి పార్టీ మండల నాయకులు తమతమ వాహనాలలో వెళ్ళారు. తిరుగుప్రయాణంలో ముందు జెడ్‌పీటీసీ వాహనం,తర్వాత వైస్‌ఎంపీపీ వాహనం,దానివెనుక ఆనందాపురం సర్పంచ్ భర్త ఊసా అనిల్ కారు వస్తున్న క్రమంలో ఫారెస్ట్‌సిబ్బంది వాహనాలను సడెన్‌గా ఆపడంతో,అనిల్ తన కారు ముందు కారుకు తగలకుండా జాగ్రత్తపడినప్పటికీ, ముందు కార్లలో వున్న వ్యక్తులు దిగి నానా దుర్భాషలా డుతూ కొట్టినంత పనిచేశారని బాధితులు తెలిపారు. అంతేకాక మిట్టగూడెంలో వున్న వారి బంధువులకు,స్నేహితులకు చరవాణిలో సమాచారం అందజేయగా,అనిల ,బోద రామకృష్ణారెడ్డి,వెన్న అశోక్ ప్రయాణిస్తున్న కారుని బానోత్ నాగేశ్వరరావు,ముత్యాల నర్సింహారావు, గజ్జెల దేవేందర్‌రెడ్డి మిట్టగూడెంలో ఆపి వీరిపై పిడిగుద్దులు గుద్దుతూ దాడికి పాల్పడినట్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# ప్రతి ఓటర్‌ను కలుసుకోవాలి

**-ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి**

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి**



మణుగూరు, (ప్రభాతవార్త), మార్చి 8: ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి సైనికుడిలా పని చేయాలని, ప్రతి ఓటర్‌ను కలిసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మణుగూరు పట్టణంలో బుధవారం నిర్వహించిన బీజేపీ పినపాక నియోజకవర్గ స్థాయి వర్క్‌షాప్‌లో వారు పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో కల్వకుంట్ల ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి గోల్కొండ కోటపై కాషాయం జెండా ఎగురవేయాలని వారు పిలుపు ఇచ్చారు. ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో అందర్నీ కలుసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా పన్నుల రూపంలో ప్రజలను వంచించి మోసం చేస్తుందో ప్రజలకు చెప్పాలన్నారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గ కన్వీనర్ పున్నం భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు, మహబూబాబాద్ పార్లమెంటు కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాంనాయక్, జిల్లా కార్యదర్శి చిర్రా సరస్వతి, పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఈసాల వెంకటేశ్వర్లు, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు రవీంద్రనాథ్, ఆయా మండలాల అధ్యక్షులు శక్తి కేంద్రాల ఇంచార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పాలు, ఒడ్లను సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అనంతరం సింగరేణి ఉన్నత పాఠశాల నుంచి జెకే కాలనీలో



సీఈఆర్ క్లబ్ వరకు మహిళలు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సీఈఆర్ క్లబ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్ని సేవా అధ్యక్షురాలు మధురవాణితో పాటు ఇతర సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విశిష్ట అతిధిగా ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా



పలువురు అతిథులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, సెలవు లేకుండా శ్రమించే నిరంతర శక్తి మహిళ అని, నిత్యం కుటుంబం గురించే ఆలోచించే ఏకైక వ్యక్తి అని, కొద్ది కాలంగా మహిళలు అన్ని రంగాలలో వృద్ధి చెందుతున్న ఇంకా ఆడా-మగ బేదాలున్నాయని, ఇది తొలగి సమాన హక్కులు రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జీఎం ఎం.షాలేమురాజు మాట్లాడుతూ మహిళలు నేటి యుగంలో పురుషులతో సమానంగా ముందుకు వెళ్తున ఆనరని తెలిపారు. మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు ఆటలు, పాటలు, నాటికలు, హాస్యవల్లరి, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆటల పోటీలలో గెలుపొందిన వారికి, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేసి, ఉత్తమ మహిళలుగా ఎంపికైన పలువురిని సన్మానించారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు



జి.శ్రీహరి, పి.కృష్ణ, సాయిస్వరూప్, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ కల్పన, సేవా సెక్రటరీ కె.విజయ, ఉషశ్రీ ప్రహ్లాద్, రజిత, ఆశ్నా, సమాచార సేవా సమన్వయ కర్తలు కిశోర్, కోట సాంబయ్యలు పాల్గొన్నారు.

# మహిళా అభివృద్ధితోనే దేశ ప్రగతి : ఎమ్మెల్యే

**ఇల్లెందు, ప్రభాతవార్త :** మహిళా అభివృద్ధితోనే దేశ ప్రగతి ఉంటుందని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఇల్లెందు పట్టణంతో పాటు, ఇల్లెందు నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. ఇల్లెందు పట్టణ పరిధిలోని సీఈఆర్ క్లబ్ పాల్గొని, ఇల్లెందు మండలం కొమరారం పీహెచ్‌సీలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని ఆరోవార్డులో గల శ్రీశక్తి భవనంలో, 13వ వార్డులో నిర్వహించిన మహిళా దినోత్సవ



వేడుకల్లో పాల్గొన ఆనరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలను విడుదల చేస్తూ ఒక గొప్ప కానుక ఇచ్చిందని అన్నారు. రూ.750 కోట్లు భారీ నిధులను ఆడబిడ్డల కోసం విడదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ప్రభుత్వానికి మహిళల తరుపున ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని అసెంబ్లీ, కౌన్సిల్ వంటి చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని అప్పటి ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ జాగ్రుతి అధ్యక్షురాలుగా కల్వకుంట్ల కవిత అలుపెరగకుండా పోరాటం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణవేణి, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ కవిత, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, కమీషనర్ అంకుషావలి, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు నాలి కృష్ణవేణి, బానోత్ సంతు, ఎంపీటీసీ అజ్మీర బిచ్చా, ఘాజి, డాక్టర్ లోహిత, ప్రియాంక, పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**టేకులపల్లి,ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అంతర్జాతీయ మహిళల దినోత్సవ సందర్భంగా బుధవారం టేకులపల్లి ఉన్నత పాఠశాలల్లో మహిళ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణంలో, సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో,టేకులపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ మేరకు జరిగిన దినోత్సవ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆనంతరం పలువురు మహిళ ఉపాధ్యాయురాలుకు, ఎంపీపీ భూక్య రాధకు సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ భూక్య రాధ మాట్లాడారు. నేటి సమాజంలో అందరూ సమానమే అన్నారు. జరిగిన సమావేశంలో పలువురు యూనియన్ నాయకులు మాట్లాడారు.



మహిళలు ఆర్థిక రాజకీయ, సామాజిక , వాణిజ్య రంగాల్లో రాణిస్తున్నారన్నారు. సామ్యవాద రాజకీయ ఘటనగా ప్రారంభమైన మహిళ దినోత్సవం నేడు అంతర్జాతీయస్థాయిలో ప్రఖ్యాతి గాంచిందన్నారు. ఆకాశమే హద్దుగా మహిళలు ఎదుగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో



టేకులపల్లి సర్పంచ్ బోడ సరిత, ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు రవీందర్, కిషోర్‌సింగ్, హరిలాల్, మోతిలాల్ , వైద్యాశాలలో వైద్యాధికారి డాక్టర్ దినేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఠాగూర్ విద్యాసంస్థల్లో మహిళా దినోత్సవం

**వైరా, మార్చి08,ప్రభాతవార్త:** స్థానిక ఎస్ఆర్ ఠాగూర్ విద్యాసంస్థలైన ఎస్ఆర్ డిగ్రీ కళాశాల, క్రాంతి జూనియర్ కళాశాల, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల ఛైర్మన్ సంక్రాంతి సునీత రవికుమార్ కేక్ కట్ చేసిఇ విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో సగభాగం అయిన మహిళలకు చట్టసభల్లో సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. నేడు మహిళలపై అసాంఘీక దాడులను అరికట్టాలని, స్త్రీల విద్యాభివృద్ధి చెందాలని, ఉపాధి అవకాశాలు కల్పించాలని, రాజ్యాంగం కల్పించిన చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ప్రిన్సిపాల్ కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, మజీద్, నాగలక్ష్మి, లత, హుస్సేన్‌బి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## మహిళా న్యాయమూర్తిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇల్లెందు ఏరియా జ్యూడీషీయల్ డిపార్ట్‌మెంట్ కోర్టు ఆవరణలో మహిళా న్యాయమూర్తిని, పీపీ, ఇతర మహిళా ఉద్యోగులను ఇల్లెందు పట్టణ కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఇల్లెందు పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, సీనియర్ నాయకులు సుదర్శన్‌కోరి, డాక్టర్ రామచంద్రనాయక్, పులి సైదులు, జాఫర్, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెండ్ లింగాల జగన్నాథం, ఐజాక్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా అధ్యక్షురాలిని సన్మానించిన వైద్యులు

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



సింగరేణి సేవా సమితి ఇల్లెందు ఏరియా అధ్యక్షురాలు జి.మధురవాణిని ఇల్లెందు ప్రభుత్వ వైద్యులు బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకొని సన్మానించారు. వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ శిరీష్‌కుమార్, ఆర్ఎంవో డాక్టర్ హర్షవర్ధన్ ఆదేశాలతో జీడీఎంవో డాక్టర్ సాయి చరిష్మా సీనియర్ డాక్టర్లు అయేషా, రమ్య, వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## మొక్కలు నాటిన ఎమ్మెల్యే

**ఇల్లెందు, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్ పిలుపు మేరకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా బుధవారం ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ తన క్యాంపు కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మహిళలు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, పార్టీ కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, గిన్నారపు రాజేష్, పాల్గొన్నారు.

## మున్నూరు కాపుసంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన మున్నూరుకాపు కులానికి చెందిన రిపోర్టర్ ఆవుల భాస్కర్‌రావు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆ సంఘం ఇల్లెందు పట్టణ అధ్యక్షులు పింగళి నరేశ్, కుల పెద్దలు నోటరీ లాయర్, సీనియర్ అడ్వకేట్ దంతాల ఆనంద్, ఆకుల చందర్, పగడాల చందు, ప్రేమ్ తదితరలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితులను అడిగితెలుసుకుని అధైర్యపడొద్దని ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం కులు పెద్దలు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ ఫోన్ ద్వారా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మనోధైర్యాన్ని నింపారు. మున్నూరుకాపులకు సంఘం అన్ని వేలలా అండగా ఉంటుందని ఈ సందర్భంగా అధ్యక్షులు పింగళి నరేశ్ తెలిపారు.

## స్త్రీ ఓ శక్తి : బోయినపల్లి

అన్నపురెడ్డిపల్లి, ప్రభాతవార్త

స్త్రీ అంటే ఓ శక్తి అని, ఆమె లేనిదే జీవితమే లేదని బి.ఆర్.యస్ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్‌అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం మండల పరిధిలోని యర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రవైద్యులు ప్రియాంక, తన్మయిలను శాలువాతో సన్మానించి సత్కరించారు. నా"ఓర్పు, సహనం, నిబద్ధతకు మారు పేరు స్త్రీ మూర్తి అని, భారతీయ సంస్కృతిలో మహిళలకు ఎంతో గొప్ప స్థానంఉందని, తల్లిగా, భార్యగా, చెల్లిగా, కూతురుగా మగవాడి జీవితంలో గొప్ప పాత్ర పోషిస్తున్నారని, వారి జీవితాన్ని కుటుంబం కోసం, సమాజం కోసం అంకిత మిస్తున్నారని అటువంటి స్త్రీ మూర్తిని గౌరవించటం ప్రతి ఒక్కరిబాధ్యతన్నారు". ఈ కార్యక్రమంలో వైస్ యం.పి.పి మామిళ్ళపల్లి రామారావు, సర్పంచ్ నున్నా బసవయ్య, సిబ్బంది వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.






## మహిళలకు ఘన సత్కారం

దమ్మపేట, మార్చి 8 (ప్రభాతవార్త):

అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని మహిళలను బుధవారం సత్కరించుకోవడం జరిగింది మారప్పగూడెం గ్రామ పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. సర్పంచ్ కోర్స సాయిరూప ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు మహిళలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి చలపతిరావు, కోర్స వెంకటేశ్వరావు, పూనెం వెంకటేశ్వరావు, కార్యదర్శి ముక్తేశ్వరావు పాల్గొన్నారు.



మల్కారంలో:

మండల పరిధిలోని మల్కారం గ్రామంలో మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ క్రమంలో పలువురు మహిళలను సత్కరించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని వారి సేవలను ప్రజలకు అందించాలని కార్యదర్శి సహీద్‌జాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రూప్‌సింగ్, బుద్దే కోటేశ్వరావు, శ్రీరాముల ప్రసాద్, హెచ్ఎం రామారావు, సూర్యవేణి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పేటలో మహిళా దినోత్సవ వేడుకలు

అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త):

అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు బుధవారం పేటలో ఘనంగా జరిగాయి. స్థానిక కమ్యునిటి హెల్త్ సెంటర్‌లో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను జరిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో మహిళలకు క్రీడా పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. అదే విధంగా పలు రంగాల్లో విధులు నిర్వహిస్తున్న మహిళలకు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కెమిలాయిడ్స్ మేనేజర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వికెడివి కళాశాలలో పనిచేస్తున్న సిబ్బందిని ప్రన్సిపాల్ శేషుబాబు, విద్యార్థులు కలిసి ఘనంగా సత్కరించారు. వైఎస ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర ంలో మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ క్రమంలో నాయకులు సోయం వీరభద్రం ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహంకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అమ్మసేవా సదనంలో కేక్ కట్‌చేసి వృద్ధులకు చీరలు, బట్టలు పంపిణీ చేశారు.







## వైభవంగా అయ్యప్ప స్వామి జన్మదినోత్సవం



దమ్మపేట రూరల్ ,మార్చి8 (ప్రభాతవార్త :

స్థానిక మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో చైర్మన్ పోతినేని శ్రీరామ వెంకట్రావు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు బుధవారం జరిపారు. తెల్లవారుఝాము నుండే స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పూజాలు, నీరజన మంత్రపుష్పాలు ప్రథమ గురుస్వామి నర్సింహాచారి స్వామి ఆధీనంలో ఆలయ అర్చకులు అవినాష్ ఉపాధ్యాయ్ చేశారు. అనంతరం ఉత్సవ స్వామి వారిని ఆలయంలో ప్రదక్షిణలు గావించి స్వామి భక్తులు అయ్యప్ప నామ స్మరణతో భజనలు చేశారు. కేక్ కట్ చేసి మిఠాయి పంపకాలు, నైవేద్యాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి వారికి నూతన వస్త్రాలను జ్యూయలరీ షాప్ యజమాని దారా శివాజీ దంపతులు అందించారు. ఎంతో మహిమాన్వితమైన అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతి బుధ, శుక్ర, శని,వారాలలో రోజువారీ పూజలతో పాటుగా అధనంగా ప్రత్యేక పూజలు నిర్వమిస్తున్నామన్నారు. భక్తులు తమ కోర్కెలను తీర్చుకోవడానికి ఆలయ సందర్శన కు ఎటువంటి రుసుము చెల్లించకుండానే ఉచిత దర్శన సౌకర్యం కల్పించామన్నారు. కార్యక్రమంలో శ్రీరాముల శరత్ కుమార్, పట్వారిగూడెం నుండి గురుస్వా మి శ్రీరాముల జానకిరాం దంపతులు , పందేటి వెంకటేశ్వరరావు, యార్లగడ్డ సూరిబాబు, శ్రీనివాసరావు, డ్రిప్ వెంకటరత్నం, గుప్త, గంగాధర్, పాల్గొన్నారు.

## "ఆరోగ్య మహిళ" ను సద్వినియోగం చేసుకోండి

అన్నపురెడ్డిపల్లి, మార్చి 08, ప్రభాతవార్త



ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణా ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన ఆరోగ్య మహిళాకార్యక్రమాన్ని మండలంలోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారిణి ప్రియాంక కోరారు. బుధవారం యర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మండల బి.ఆర్.యస్ అధ్యక్షులుబోయినపల్లి సుధాకరరావు, సర్పంచ్ మడకం పోతమ్మలచే ప్రారంభించారు. "రాష్ట్రంలోని ఆడపడుచులకు ఎదురయ్యే అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స అందించటం ద్వారా భావితరాలకు ఆరోగ్యవంతమైన మహిళలను అందించటమే ఈ కార్యక్రమం యొక్క లక్ష్యమని, అందులో భాగంగాముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న రక్తహీనత, థైరాయిడ్, బి.పి, షుగర్, క్యాన్సర్" వంటి వాటిని గుర్తించిఉచితంగా చికిత్స అందించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ యం.పి.పి మామిళ్ళపల్లి రామారావు,సర్పంచ్ నున్నా బసవయ్య, వైద్యాధికారిణి తన్మయి, సిబ్బంది వెంకటేశ్వరావు, నాగేశ్వరరావు, పూలమ్మ, శారారాణితదితరులు పాల్గొన్నారు.

## పాసిస్టు మనువాద దాడికి వ్యతిరేకంగా పోరాడుదాం

దమ్మపేట, మార్చి 8 (ప్రభాతవార్త):

కేంద్ర ప్రభుత్వ పాసిస్టు మనువాద విధానాలకు వ్యతిరేకంగా మహిళలు పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘ పిఓడబ్యూ నాయకురాలు తెల్లం బంగారమ్మ పేర్కొన్నారు. బుధవారం మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కొద్దిమందిగా ఉన్న కార్పొరేట్లకు దేశ సంపదను దోచి పెడుతుందని అన్నారు. మనువాద విధానాలకు వ్యతిరేకంగా మహిళలు పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాక వెంకటేష్, కారం వెంకటమ్మ, కుర్సం నాగమ్మ, నాగమణి, లక్ష్మి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఏకుల పోతమ్మ తిరుణాల మహోత్సవంలో పాల్గొన్న తుమ్మల



దమ్మపేట, మార్చి 8 (ప్రభాతవార్త):

మొద్దులగూడెంలో వేంచేసి ఉన్న శ్రీ ఏకుల పోతమ్మ తల్లి తిరుణాల మహోత్సవంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకున్న తుమ్మల ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరావు, దొడ్డా రమేష్, దొడ్డా ప్రసాద్, కానిసి నాగ ప్రసాద్, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సర్పంచ్ అవార్డును అందుకున్న ఊట్లపల్లి సర్పంచ్

అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త):



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరిగిన కార్యక్రమంలో మండల పరిధిలోని ఊట్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ సాధు జ్యోత్స్నబాయి ఉత్తమ పంచాయతీ సర్పంచ్‌గా అవార్డు అందుకున్నారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కలెక్టర్ అనుదీప్, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరావులు హాజరు కాగా వారి చేతుల మీదుగా ఉత్తమ పంచాయతీ సర్పంచ్‌గా అవార్డు అందుకున్నారు.

## ఎటిఎ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

అశ్వారావుపేట రూరల్, మార్చి 8 (ప్రభాతవార్త):

ఈనెల 11న మణుగూరులో జరిగే ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్(ఎటిఎ)మహాసభలను జయప్రదం చేయాలని సంఘ మండల అధ్యక్షులు కోర్స రాజేష్ పిలుపు నిచ్చారు. బుధవారం మండలంలోని పండువారిగూడెం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ రేగా కాంతారావు హాజరౌతారని అన్నారు. ఆదివాసుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ హక్కులను సాధించే ఏకైక సంఘం ఎటిఎ అని అన్నారు. ఈకార్యక్రమంలో సీతారాములు, రాము, శ్రీను, రాజేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిశీల మహిళా సంఘం ప్రదర్శన

అశ్వారావుపేట రూరల్, మార్చి 8 (ప్రభాతవార్త):



అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో పేటలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సదస్సులో నూపా సరోజిని మాట్లాడుతూ భారతదేశంలో మహిళలను రెండో తరగతి పౌరులుగా చేస్తూ మహిళలకు కనీస హక్కులు లేకుండా చేస్తున్నారని అన్నారు. దేశంలో రోజురోజుకి అత్యాచారాలు పెరిగిపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జి ప్రభాకర్, కంగాల కల్లయ్య, బుచ్చిరాజు, కె భూలక్ష్మి, పి శారద తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపనలు

అశ్వారావుపేట రూరల్, మార్చి 8 (ప్రభాతవార్త):

మండలంలోని రెండు పంచాయతీల్లో బుధవారం సిసి రోడ్డు నిర్మాణాలకు భూమిపూజలు చేయడం జరిగింది. ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మండలంలోని నారంవారిగూడెం కాలనీలో సిసి రోడ్డు పనులను సర్పంచ్ నారం రాధ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అదే విధంగా వేదాంతపురం పంచాయతీలో సర్పంచ్ సోమిని శివశంకర్ ప్రసాద్ ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారితకు పాటుపడాలి

*కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 8*

నేడు సమాజంలో మహిళలకు సముచిత స్థానం ఆశించినంతగా లభించటంలేదని, మహిళా సాధికారిత సాధించేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని మండల బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బానోతు పద్మావతి, ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షురాలు బానోతు పద్మావతి అధ్యక్షతన మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ పర్యవేక్షణలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ రంగాలలో పనిచేస్తున్న ఐసిడిఎస టీచర్లు, ఎఎన్ఎంలు, ప్రజాప్రతినిధులు మహిళలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సమాజంలో స్త్రీ పట్ల జరుగుతున్న అన్యాయాలు, అసమానతలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా దినోత్సవం అంటే సంబరాలు చేసుకోవడం కాదు, మహిళా హక్కుల కోసం పోరాడి సాధించుకున్న రోజు అని దీనిని హక్కుల దినంగా పాటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మనువాదాన్ని ప్రోత్సహిస్తూ మహిళలను అభివృద్ధిలో వెనక్కి నెట్టివేస్తుందన్నారు. మహిళా





సాధికారిత సాధించేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు. యువతులు , మహిళలపై వేదింపులు ఎక్కువయ్యాయని ఆదునిక యుగంలో మహిళలకు రక్షణ కరువు అవ్వడం బాధాకరమన్నారు. మహిళా ప్రతినిధులు పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నా కొన్ని సందర్భాల్లో వివక్షత చూపించటం విచారకరమన్నారు. సర్పంచ్‌లు, ఎంఎల్ఏలు, ముఖ్యమంత్రుల స్థాయిలో అన్ని పార్టీలు సముచిత స్తానం అందివ్వాలన్నారు మహిళా రిజర్వేషన్ బిల్లును అమలులోకి తీసుకొచ్చినపుడే ఆ బిల్లు ప్రాధాన్యత సంతరించుకుంటుందన్నారు. మహిళలు గతంలో కంటే ఈ తరంలో అన్ని రంగాల్లో దూసుకపోతున్నారని పురుషులపై ఆధారపడికుండా స్వయంశక్తిని సాధించుకునేలా కృషి చేయాలన్నారు. వ్యవసాయం రంగం మొదలుకుని అంతరిక్షం వరకు మహిళలు సాధించిన ఘనత అమోఘమన్నారు. ఎందులోనూ మహిళలు తీసి పడేయ్యడానికి వీల్లేకుండా ప్రతి పనిని ఓర్పుతో విజయవంతంగా పూర్తి చేస్తారన్నారు. మహిళలపై వివక్ష పోవాల్సిన అవసరం ఉందని రాబోయే తరానికి మహిళలు ఆదర్శంగా ఉంటారన్నారు. మహిళా సర్పంచ్‌లు వట్టం ఉమారాణి, గుగులోతు పద్మా మంగ్యానాయక్, ఈసం అరుణ, అంగన్వాడీ టీచరు జర్పుల శాంతితో పాటు పలువురు ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తోటకూరి శోభారాణి, బూక్యా చాందీ, వైఎస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, వైద్య సిబ్బంది పద్మ, సుధారాణి, ధనలక్ష్మీ, కల్పన, రాధ,ఐసిడిఎస్ సిబ్బంది విజయకుమారి, శాంతి, లక్ష్మీ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# భారతావనిలో భారతమాత

*వైరా, మార్చి08,పభాతవార్త:*

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పధకాలు ప్రవేశపెట్టి మహిళలకు, చిన్నారులకు అండగా ఉంటుందని, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, కెసిఆర్ కిట్టు, ఆరోగ్య మహిళ ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి భారతదేశంలో లేనటువంటి ఎన్నో మంచి కార్యక్రమాలు మహిళలకు అందిస్తుందని, ఏ ఆడపిల్ల ఇబ్బందిపడకూడదని మరెన్నో సంక్షేమ పధధకాలకు శ్రీకారం చుట్టిందని కొనియాడారు. అటు తర్వాత మహిళ అధికార ప్రతినిధులకు, ప్రజాప్రతినిధులకు ప్రత్యేకంగా సన్మానం చేశారు. స్వయం సహాయక సేవా సంఘాల వడ్డీ రాయితీ రూ.20,14,254లు చెక్కుని సంబంధిత శాఖల వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, వైరా మండల తహాశీల్దార్ అరరుణ, మున్సిపాల్ కమీషనర్ అనిత, వైరా మండల మహిళా అధ్యక్షురాలు, గన్నవరం ఎంపిటిసి సౌజన్య, కౌన్సిలర్‌లు ఏదునూరి పద్మజ, మాదినేని సునీత, కర్నాటి నందిని, దారెల్లి పవిత్రకుమారి, ఖానాపురం సర్పంచ్ షిరిఫర్ద్, లింగన్నపేట సర్పంచ్ అనిత, వివిధ గ్రామాల మున్సిపాల్, రూరల్ ప్రాంతాల మెప్మా కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్‌లు, మినీ అంగన్‌వాడీ టీచర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, వైరా పట్టణ సోషల్ మీడియా



కన్వీనర్ మోటపోతుల సురేష్, రూరల్ సోషల్ మీడియా కన్వీనర్ సింగవరపు నరేష్, మున్సిపాల్ కోఆప్షన్ సభ్యులు అప్పం సురేష్, మండల యువజన విభాగం అధ్యక్షులు జవ్వాజి నాగరాజు, జిల్లా నాయకులు పసుపులేటి మోహన్‌రావు, పట్టణ నాయకులు ఏదునూరి శ్రీను, కర్నాటి హనుమంతరావు, మరికంటి శివ, సర్పంచ్‌లు బుద్దా సురేష్, కోట ఏలీషా, చాపల సురేష్, కోపిల తంబి, పులిగుట్ట లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయ చైర్మన్ మడుపల్లి సైదా, కార్మిక విభాగం నాయకులు నరేష్, దాసరి శ్రీను, కంచర్ల నాగేశ్వరరావు, వేముల రమేస్, షేక్ షకీల్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## 22న వైరాలో జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయండి

*వైరా, మార్చి08,ప్రభాతవార్త:*

కేంద్ర ప్రజావ్యతిరేక విధానాలు ప్రజలకు వివరించేందుకు ఈ నెల22న వైరాలో జరుగు బస్సుయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం వైరాలో సుంకర సుధాకర్ అధ్యక్షతన బోడేపూడి భవన్‌లో జరిగిన సమావేశంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ రైతులకు రుణమాఫీ చేయలేదని, ఢిల్లీలో జరిగిన ఉద్యమానికి నరేంద్రమోడీ ఇచ్చిన హామీలు అమలు కాలేదని, ఉపాధిహామీ పథకం నిధులు తగ్గించి ప్రజలకు అన్యాయం చేస్తునానరని, నిరంతరం గ్యాస్, పెట్రోల్ ధరలు పెంచుతూ ప్రజలపై భారం మోపుతున్నారని, పలు సమస్యలను తెలంగాణ రాష్ట్రంలో మూడుచోట్ల బస్సు యాత్ర ప్రారంభమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా వీరభనరదం, బొంతు రాంబాబు, కొండబోయిన నాగేశ్వరరావు, తోట



నాగేశ్వరరావు, ఏన్కూరు, కొణిజర్ల,కారేపల్లి కార్యదర్శులు దొంతెబోయిన నాగేశ్వరరావు, చెరుకుమల్లి కుటుంబరావుఉ, కుందనపల్లి నరేంద్ర, చింతనిప్పు చలపతిరావు, బోడపట్ల రవీందరర్, మల్లెంపాటి రామారావు, తూము సుధాకర్, బాణాల శ్రీను, వేల్పుల రాములు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటిక సమస్యను పరిష్కరించండి

*వైరా, మార్చి08,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ రెండో వార్డులో ఎవరైనా చనిపోతే దహన సంస్కరణలు నిర్వహించడానికి స్మశానవాటిక సమస్య తీవ్రంగా ఉందని బుధవారం సమస్యను పరిష్కరిం చాలని మున్సిపాలిటీ రెండో వార్డు ప్రజలు వినతిపత్రం ఎమ్మెల్యే రాములు నాయక్‌కు వినతి పత్రం అందించారు. స్మశానవాటికను ఆక్రమించుకొని దహన సంస్కరణలకు అడ్డుపడుతు న్నారని, తప్పుడు ధృవీకరణ పత్రాలతో పాస్ పుస్తకాలు చేయించుకొని దహన సంస్కరణలకు దారి లేకుండా చేస్తున్నారని, ఈ సమస్యను పరిష్కరించాలని వారు వినతిపత్రంఓ పేర్కొన్నారు. త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.

## సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు

**వైరా, మార్చి08,ప్రభాతవార్త:** వైరాలోని షిరిడి సాయిబాబా మందిరపు 23వ వార్షికోత్సవ శ్రీకృష్ణ ధ్యాన మందిరం, శ్రీసాయి మందిరంలో చతుర్ధ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు అలంకరణ భజన కార్యక్రమం, అన్నదానం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయిబాబా సేవా సమితి గండగలపాడు వారు పాల్గొని విజయవంతం చేశారు.




## కెజిబివి ప్రత్యేక అధికారిణి ఝూన్సీ సౌజన్యకు సన్మానం

*కారేపల్లి, ప్రభాతవార్త,*



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కెజిబివిలో ప్రత్యేక అధికారిణి ఝూన్సీ సౌజన్యను బుధవారం బిఎస్‌పి వైరా నియోజకవర్గ ఇంచార్జి ఆదెర్ల రాములు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దామెర్ల సత్యనారాయణ, వీరబాబులు శాలువా కప్పి సన్మానించారు. మహిళలు ఎంతో ధైర్యంతో తమ విధి నిర్వహణను నిర్వర్తిస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారన్నారు. ప్రభుత్వం మహిళా రక్షణకు చేపట్టిన చట్టాలు సక్రమంగా అమలు చేసేలా ప్రభుత్వాలు పాటుపడాలన్నారు. అన్ని రంగాల్లో నేడు పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారని తెలిపారు.

## అవార్డు అందుకున్న అంగన్వాడీ సూపర్వైజర్



*కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 8*

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖనుండి కామేపల్లి ప్రాజెక్టు విశ్వనాధపల్లి సెక్టార్‌లో పనిచేస్తున్న అంగన్వాడీ సూపర్వైజర్ రమాదేవికి జిల్లా స్థాయి అవార్డును ఖమ్మంలో బుధవారం అందజేసారు. కలెక్టర్ విపి గౌతమ్ అధ్యక్షతన భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రభుత్వ కార్యక్రమంలో సింగరేణి మండలానికి చెందిన సూపర్వైజర్ రమాదేవితోపాటు అంగన్వాడీ టీచర్ దేగమాంబ, బేబి, సుమలతలకు అవార్డులతో పాటు ప్రశంసాపత్రాలను అందజేసారు. అంగన్వాడీ సిబ్బందికి అవార్డులు రావడం పట్ల సిడిపిఓ దయామణి ప్రత్యేక అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో బాద్యతాయుతంగా వ్యవహరిస్తూ మరికొందరికి ఆదర్శవంతంగా నిలవడం మార్గదర్శకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంఎల్‌సి తాతా మధు, జడ్పి చైర్మన్ కమల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో హోళీ సంబరాలు

*కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 8*

మండల పరిధిలోని గ్రామాల్లో బుధవారం ఘనంగా హోలీ ఉత్సవాలను జరుపుకున్నారు. అప్పాయిగూడెంలో బిఆర్ఎస్ మండల నాయకులు అజ్మీర వీరన్న ఆధ్వర్యంలో హోలీ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భూక్యా శంకర్ అజ్మీర బిచ్చానాయక్, అప్పాయిగూడెం సర్పంచ్ అజ్మీర అరుణ, వాంకుడోతు కరణ్‌సింగ్, భూక్యా రాంకీ, మోహన్, లక్ష్మణ్, వినోద్, తదితరులు పాల్గొన్నారు


## వివాద స్థలాన్ని పరిశీలించిన ఎంఇఓ

*కారేపల్లి, ప్రభాతవార్త, మార్చి 8*



సింగరేణి మండలం చల్లపల్లి గ్రామంలో పాఠశాల ఆవరణలో గల వివాద స్థలాన్ని బుధవారం ఎంఇఓ జయరాజు పరిశీలించారు. పాఠశాలకు సంబందించిన ఖాళీ స్తలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని దీనికి సంబందించి కలెక్టర్ ఆదేశానుసారం నడుచుకోవాలని సూచించారు. అప్పటివరకు ఈ స్థలంలో ఎలాంటి కట్టడాలు చేపట్టవద్దని గ్రామస్తులకు, గాదెపాడు సర్పంచ్ కేలోతు స్వప్న సూర్యకుమార్‌కు సూచించారు. ఈ కార ్యక్రమంలో సర్పంచ్ స్వప్న , కాంప్లెక్స్ హెచ్‌ఎం ప్రేమ్‌కుమార్, సిఆర్‌పి పరమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండుతున్న సాగర్ ఆయకట్టు...ఆందోళనలో రైతులు..





కల్లూరు, మార్చి 08, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని ఆయకట్టు క్రింద వరి పంట చాలీచాలని నీరుతో వారాబంధి వలన వరి పంట నెర్రలు బారి ఎండుతుంది. మండల పరిధిలోని లోకవరం, పుల్లయ్య బంజర, పేరువంచ, కొర్లగూడెం, పుణ్యపురం, లింగాల, చండ్రుపట్ల, బస్వాపురం, రావికంపాడు, తెలగవరం, రఘునాథగూడెం, ఎర్రబోయినపల్లితో పాటు పెద్దారం, ఎర్రమాడు, చింతలపాడు, ఊటుకూరు, ముష్టికుంట్ల, మైనర్ల పరిధిలో ఉన్న ఆయకట్టు 30 వేల ఎకరాల్లో వరి పంట ఎండిపోతుంది. వారాబంధితో ఎండిపోతుంది. ప్రభుత్వం వారాబంధి పేరుతో పంటలను నాశనం చేస్తుందని రైతులు వాపోతున్నారు. నిరంతరం నీరు అందించి పంటలను రక్షించాల్సిం ది పోయి వారాబంధి పేరుతో రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వహిస్తున్నారని వాపోతున్నారు. చేతికందే దశలో ఎండుతుంది. మండలంలో మాగాణి పంట వరి పంట చేతికందే దశలో నీరు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపో వడంతో పంటలు ఎండిపోతున్నాయి. వరి పంట పండించే రైతులు సాగర్ ఆయకట్టు పరిధిలో లిఫ్టుల పరిధిలో 22 వేల మంది రైతులు 30 వేల ఎకరాల్లో ఎకరాకు రూ. 25 వేలు పెట్టుబడి పెట్టి వరి పంటను పండిస్తున్నారు. ప్రతి సంవత్సరం అందించినట్లుగానే ఈ సంవత్సరం కూడా నీరు చాలినంత అందిస్తారనే ఆశతో వరి పంటను సాగు చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం, సమన్వయ లోపం, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం, ప్రణాళిక లోపంతో రైతులను వీపుపై చాపు దెబ్బ కొడుతున్నారని వాపోతున్నారు. పూర్తి స్థాయిలో సరిపోను నీరందిస్తేనే పంటలు రక్షించబడుతాయని రైతులు తెలుపుతున్నారు. మండల పరిధిలోని పుల్లయ్య బంజర్, ముచ్చవరం, యజ్ఞనారాయణపురం, చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, మర్లపాడు, తెలగవరం, ఎర్రబోయినపల్లి, కొర్లగూడెం, లక్ష్మీపురం, చండ్రుపట్ల తదితర గ్రామాల పరిధిలో ఉన్న కండ్ల ముందే వరి పంట నెర్రలు బారిఎండిపోవడంతో ఏమి చేయలేక రైతులు కన్నీరు పెడుతున్నారు. లిఫ్టుల పరిధిలో ఉన్న ఆయకట్టు కూడా నీరు అందక ఎండుతుంది. త్రీఫేస్ విద్యుత్ సరఫరా మరోన వైపు వారాబంధితో చాలీచాలని నీళ్ళతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు తెచ్చి పంటలు సాగించడం చేతికొచ్చే దశలో ఎండిపోతుండటంతో అప్పుల పాలై ఆత్మహత్యలే శరణ్యం అని రైతులు చర్చించుకుంటున్నారు. నిరంతరం పూర్తి స్థాయిలో నీరు అందించి పంటలను రక్షించాలని రైతులు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. లేనిచో ఆందోళనకు సిద్దమవుతామని పేర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాలను, ప్రజాప్రతినిధుల గృహాలను దిగ్బంధనం చేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు.

# చెన్నూరు పీహెచ్‌సీలో మహిళా దినోత్సవ వేడుకలు

## మహిళా ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర

కల్లూరు, మార్చి 08, ప్రభాతవార్త

మండల పరిధిలోని చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ సీతారాం హాజరై మహిళా ఆరోగ్య శిబిరాన్ని ఘనంగా వారు ప్రారంభించారు. కల్లూరు డివిజన్ పరిధిలోగల చెన్నూరు పిహెచ్‌సిని పరిగణనలోకి తీసుకుని నెలలో ప్రతి మంగళవారం కూడా మహిళలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు, అవగాహన



పరీక్షలు తప్పకుండా నిర్వహించాలని సండ్ర వారికి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీఠ వేసిందని, ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర సర్కారు మహిళల కోసం ఎంతో ప్రాధాన్యతను ఇస్తూ వారికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. సమాజంలో మహిళలకు ఎంతో ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు గ్రామసర్పంచ్ పాలెపు లక్ష్మీకాంతమ్మ, ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, జట్పీ కోఆప్షన్ ఎండి. ఇస్మాయిల్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పాలెపు రామారావు, మండల కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, స్థానిక ఎంపిటిసి సభ్యులు జినుగు శ్రీనివాసరావు, కల్లూరు మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, వెన్నవల్లి బీఆర్ఎస్ నాయకులు మత్తి గోపాల్, చెన్నూరు పిహెచ్‌సి వైద్యులు లావణ్య, ఇగ్రత్ సభాస్సుమ్, పుసులూరి శ్రీకర్, ఎఎన్ఎంలు, ఆశాలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహిళాదినోత్సవం

## పలువురు మహిళలకు సన్మానం

సత్తుపల్లి, మార్చి 08,ప్రభాతవార్త:

ప్రపంచ అంతర్జాయతీ మహిళా దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోవాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రముఖులైన మహిళలను సన్మానించడం జరిగింది. వాసవి క్లబ్ అధ్యక్షులు పోకూరి కృష్ణ ప్రసాద్,, కార్యదర్శి గుడిమెట్ల ప్రసాద్, కోశాధికారి వనమా నరేష్, డిస్ట్రిక్ట్ హెల్త్ క్యాంపు చైర్మన్ మొరిశెట్టి సాంబశివరావు, పెనుగొండ రమేష్, ఒంటిపల్లి ఆదినారాయణ మరియు వనిత క్లబ్ సభ్యులు పెనుగొండ పద్మిని, పెనుగొండ మోహిని,నిర్మల వనమా లక్ష్మీ, సుజాతలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మహిళా దినోత్సవాన్ని



పురస్కరించుకొని సత్తుపల్లి ఆర్యవైశ్య,ఆధ్యాత్మిక వృద్ధురాలు పెనుగొండ శకుంతల, వైద్యరంగంలో పేదలకు ఎన్నో సేవలందిస్తున్న డా.రాఘమయి విజయ్‌కుమార్, అదే విధంగా బ్రహ్మకుమారిస్ ఆధ్యాత్మిక సేవలందిస్తున్న రాధ అక్కకు,ఆయుర్వేద పద్ధతిలో ప్రకృతి వైద్యం అందిస్తూ అనేక మంది పేదవారికి సేవలందిస్తున్న డ్యాక్టరేట్ అందుకున్న సుధ, అలాగే సత్యసాయి సేవా సమితి సభ్యురాలు అయి, బాల వికాస్ ద్వారా అనేక మంది పేద పిల్లలకు ఆధ్యాత్మిక విషయాలతో పాటు విద్యనందిస్తున్న యోగా గురూజీ తనూజలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ హెల్త్ క్యాంపు చైర్మన్ మొరిశెట్టి సాంబశివరావు మాట్లాడుతూ ఆనాటి మహిళలు మరియు ఈ నాటి మహిళలకు ఉన్న వ్యత్యాసాన్ని గురించి వివరించారు. సన్మాన గ్రహీతలు డా. రాఘమయి, సుధలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మాకు ఈ సన్మానం దక్కడం సంతోషంగా ఉందన్నారు.

## నేడు తల్లాడకు కలెక్టర్ రాక

తల్లాడ, మార్చి 08, ప్రభాతవార్త

అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించడం కోసం జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ బుధవారం తల్లాడకు రానున్నారు. ఆసుపత్రి అభివృద్ధిలో జరిగిన పనులతో పాటు పాఠశాలలో నిర్మించిన యోగా భవనాన్ని పరిశీలించనున్నట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొననున్నారు.

## గరికపాడులో మొక్కలు నాటే కార్యక్రమం

వైరా, మార్చి08,ప్రభాతవార్త: గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా ఎంపి సంతోష్‌కుమార్ ప్రవేశపెట్టిన కార్యక్రమాన్ని నేనున్నా మహిళా మండల వెల్ఫేర్ సొసైటీ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో చాలెంజ్‌గా తీసుకొని బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు మెరుగు మానస, కోశాధికారి మాతంగి మౌనిక, రత్నరాజు, రాంబాబు పాల్గొన్నారు.




## అధికారులను పరామర్శించిన ఎమ్మెల్యే సండ్ర



కల్లూరు, మార్చి 08, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామంలో బుధవారం విద్యుత్ ఉన్నత స్థాయి అధికారులు వారి యొక్క తండ్రులు పప్పుల జాన్‌పాపులు, దేవ సహాయం చనిపోవడంతో బుధవారం జ్ఞాపకార్థ కూడిక సందర్భంగా పప్పుల రత్నాకర్, దాసులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించి ఓదార్చారు. జాన్‌పాపులు, దేవ సహాయం చిత్రపటాలకు నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. సంతాప సభలో వారు చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, గ్రామ గౌరవ అధ్యక్షులు అంకిరెడ్డి వెంకటరెడ్డి, న్యాయవాది పప్పుల రత్నాకర్, పాలకవర్గం, గ్రామ ప్రముఖులు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



పెనుబల్లి, మార్చి 08, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన పెనుబల్లి మండల పరిషత్ కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆదేశానుసారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ పువ్వులతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహాలక్ష్మి, మండల తహశీల్దార్ రమాదేవి, మండల ఎంపిపి లక్కినేని అలేఖ్య, పెనుబల్లి ప్రభుత్వ ఏరియా హాస్పటల్ వైద్యులు, వైద్య సిబ్బందితో పాటు ఇతర మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రసాద్, జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, సిడిసి చైర్మన్ ముక్కెర భూపాల్‌రెడ్డి, మండల ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు కనగాల సురేష్‌బాబు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మందడపు అశోక్‌కుమార్, వివిధ గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## 10న బీసీల బహిరంగ సభను జయప్రదం చేయండి



పెనుబల్లి రూరల్, 08, ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా బీసీలు, బీసీ ఉప కులాల హక్కుల సాధన కోసం సత్తుపల్లిలో ఈనెల 10వ తేదీన ఏర్పాటు చేస్తున్న సభలో భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బీసీ సంఘం జిల్లా అధికార ప్రతినిధి పంతంగి వెంకటేశ్వరరావు బుధవారం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 50 శాతం బీసీలున్నా రాజ్యాధికారానికి దూరంగా ఉంటున్నారని, బీసీలలో ఐక్యమత్యం లేకపోవడంవల్లే ఇలా జరుగుతుందని, బీసీలు అంతా ఏకతాటిగా ఉంటూ పోరాడి రాజ్యాధికారం దక్కించుకోవాలని అన్నారు. ఇందులో భాగంగా ఏర్పాటుచేసే బహిరంగ సభలో భారీ సంఖ్యలో పాల్గొని బీసీలంతా ఐక్యంగా ఉన్నామని తెలియజేయాలని ఆయన అన్నారు.

# సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**నేలకొండపల్లి, మార్చి 8 (ప్రభాతవార్త):** సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణించాలని జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, స్థానిక ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని బుధవారం నేలకొండపల్లి లోని మండల పరిషత్ కార్యాలయం నందు మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను వారు కట్ చేసి అందరికి పంచారు. అనంతరం నేలకొండపల్లి ఎస్సై జి.ప్రవంతికి వారు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మహిళా దినోత్సవంను పురస్కరించుకుని ఎస్సై జి.ప్రవంతికి స్థానిక మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, ఇటీవల జిల్లా కలక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న మూటాపురం గ్రామ సర్పంచ్ భాణోత్ రాంబాయికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మహిళలు అందరూ





ఆట, పాటలతో సందడి చేసారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, డిసిఎంఎస్ డైరక్టర్, పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, వివిధ దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, కూరాకుల నాగేశ్వరరావు, బాజా నాగేశ్వరరావు, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, నేలకొండపల్లి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, కైలాసపు వెంకటేశ్వర్లు, మోర మల్లయ్య, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు. అలాగే, అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని పైనంపల్లి పిఏసిఎస్ చైర్మన్, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పైనంపల్లి గ్రామ సర్పంచ్ కోంద్రు విజయలక్ష్మీకి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పైనంపల్లి ఎంపిటిసి మెంబర్ ఉసిరికాయల లక్ష్మయ్య, గ్రామ బిఆర్ఎస్ నాయకులు మారగాని పద్మారావు, వీరారెడ్డి, శ్రీను, మారగాని వీరబాబు, కుక్కల సామేలు, ఆవుల వెంకయ్య, ఎడ్లపల్లి అనంతరామయ్య

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**తల్లాడ, మార్చి 08, (ప్రభాతవార్త):** తల్లాడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ర్యాలీ చేపట్టారు. ఎంపిడిఓ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ మీదుగా రైతు వేదిక వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా రైతు వేదిక వద్ద డాక్టర్ రత్న మనోహర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీను మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళలు సమానత్వం కోసం కృషిచేస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. మహిళా అధికారులతో పాటు స్వయం సహాయక సభ్యులైన మహిళలు ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మార్చి 8న మహిళ దినోత్సవం



అనేది ప్రతి ఒక్కరికి తెలిసినా 2023 మార్చి 8కి ఎన్నికల వాతావరణం కొట్టొచ్చినట్లు కనబడతంతో మహిలలు కూడా తమకు ఈ రోజే స్వాతంత్ర్యం వచ్చిన సంతోషం కనిపించింది. ఈ సందర్భంగా మహిళాధికారులైన తహశీల్దార్, ఎంపిడిఓ, డ్వాక్రా, ఆశా, జట్పీటీసీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జట్పీటీసీ దిరిశాల ప్రమీల, డిఎల్‌పిఓ వాసిరెడ్డి



ప్రభాకరరావు, ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, సర్పంచ్‌లు పొట్టేటి సంధ్యారాణి, వనిగండ్ల అలేఖ్య, తల్లాడ ఈఓ ఉమ, ఏపిఎం శ్రీనివాస్, ఏపిఓ కోటయ్య, సీహెచ్వో భాస్కర్, డాక్టర్ నీలిమ, గొల్లమందల పద్మ, దగ్గుల శ్రీనివాసరెడ్డి, జీవిఆర్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన బ్రహ్మోత్సవాలు - గాలి పీల్చుకున్న పోలీసులు

**సత్తుపల్లి, మార్చి 08, (ప్రభాతవార్త):** నియోజకవర్గ పరిధిలోని ఆంధ్రా రాష్ట్ర సరిహద్దున ఉన్నటువంటి కందుకూరు గ్రామంలో అతి పురాతనమైన చరిత్రగల శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవాలయంలో జరిగిన బ్రహ్మోత్సవాలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. వేంసూరు మండలం, కందుకూరు గ్రామంలో వేంచేసి ఉన్న చరిత్ర గల దేవాలయంలో నిర్వాహకులు

మందపాటి వెంకటరెడ్డి, రాయల సత్యనారాయణ, బండి జగదీష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎద్దుల బండ లాగుడు పోటీలు మరియు రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డి పోటీలు దిగ్విజయంగా జరిగాయి. ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభమైన కార్యక్రమాలు 8న ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. ఆంధ్రా



సరిహద్దు ప్రాంతం కావడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు సరిహద్దున ఉన్న పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలకు చెందిన భక్తులు వేలాదిగా స్వామివారిని దర్శించుకున్నారు. నిర్వాహకులు ఏర్పాటు చేసినటువంటి ఎద్దుల పోటీలు, కబడ్డిపోటీలను కూడా వీక్షించారు. కబడ్డి పోటీల వద్ద మరియు ఎద్దుల పోటీల వద్ద చుట్టూ వలయంగా పె న్సింగ్‌తీగ అమర్చి బందో బస్తు ఏర్పాటు చేయడంతో ప్రేక్షక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు గట్టిబందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలు మూడవ రోజు హెటిరో డ్రగ్ అధినేత, సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, టిటిడి కమిటి సభ్యులు, రాజ్య సభ సభ్యులు డా. బండి పార్థసారథిరెడ్డి, మరో రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆఖరు రోజున బుధవారం రాష్ట్ర రవాణాశాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా పరిషత్ చైర్మన్ కమల్ రాజు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణంతో పాటు ప్రముఖులు స్వామివారిని దర్శించుకొని కబడ్డి, ఎద్దుల పోటీలలో పాల్గొన్నారు.

## విజ్ఞాన్ స్కూల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

**వైరా, మార్చి08,(ప్రభాతవార్త):** వైరా పట్టణంలో ఉన్న విజ్ఞాన్ స్కూల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్త్రీ లేకపోతే జననం లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు, స్త్రీ లేకపోతే సృష్టే లేదు అంటూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ మాట్లాడుతూ స్త్రీల యొక్క గొప్పతనం, త్యాగం గురించి విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రుంజా జయప్రకాష్ మాట్లాడుతూ మహిళలకు ఇవ్వాల్సిన ప్రాధాన్యత, గౌరవం తప్పకుండా వారికి దక్కాలని చెప్పారు.

ఈ కార్యక్రమానికి హాజరైన జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, ఎంపిపి వేల్పుల పావని, మున్సిపాల్ కమీషనర్ అనితను, 5వ వార్డు మెంబర్ మాదినేని సునీత, కౌన్సిలర్ దారెల్లి పవిత్రను రుంజా జయప్రకాశ్, వారి సతీమణి, మంజుల చేతుల మీదుగా శాలువా, మెమెంట్లతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పాఠశాలలో ఉన్న మహిళా ఉపాధ్యాయ బృందాన్ని కూడా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అతిథులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను త్రిప్పికొట్టాలి



**నేలకొండపల్లి, మార్చి 8 (ప్రభాతవార్త):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను త్రిప్పికొట్టాలని కాంగ్రేస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా ఆర్గనైజర్ మల్లెల అజయ్, ఉపాధ్యక్షుడు బండి మాధవరావు కాంగ్రేస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి లోని మండల కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నందు సోషల్ మీడియా పాలేరు నియోజకవర్గం కోఆర్డినేటర్ సుదర్శన్ ఆధ్వర్యంలో సోషల్ మీడియా సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మల్లెల అజయ్, బండి మాధవరావు మాట్లాడుతూ సోషల్ మీడియాను గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని వారు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు వివరించి చెప్పాలని వారు చెప్పారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని మండల కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో మండల మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవికి కాంగ్రేస్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, జిల్లా యువజన కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, కాంగ్రేస్ పాలేరు నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్.యాసిన్, బోదులబండ ఎంపిటిసి మెంబర్ కట్టెకోల సుధాకర్, మండల కాంగ్రేస్ నాయకులు దోసపాటి చంద్రశేఖర్, ధీరావత్ రాధాకృష్ణ, ఉన్నం వెంకటేశ్వర్లు, వడ్డె జగన్, చిట్టా సైదారెడ్డి, పాలడుగు అప్పారావు, షేక్.యాకూబ్, గోళ్ళ శ్రీనివాసరావు, గరిడేపల్లి రామారావు, మండల యువజన కాంగ్రేస్ నాయకులు యడవల్లి నాగరాజు, యాతాకుల శ్రీనాథ్, మార్తి కోటి తదితరులు పాల్గొన్నారు.

## నాగేశ్వరరావుకు ప్రముఖులు నివాళులు

**తిరుమలాయపాలెం, మార్చి 8, (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా సీనియర్ నాయకులు రాయల నాగేశ్వరరావు బుధవారం గుండెపోటుతో తుదిశ్వాసన విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్, సర్పంచ్ సంఘం నాయకులు పసులూరి నరేందర్, కమ్మ కోమటి నాగేశ్వరరావు, సీహెచ్ శిరోమణి, టీ ఝాన్సీలక్ష్మీ, సీపై పుల్లయ్య, జీ రామయ్య, రాయల రవికుమార్, పులుగుజ్జు వెంకటస్వామిటీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, గ్రామ కార్యదర్శి పప్పుల ఉపేందర్, కొలిచలం స్వామి, కిన్నెర రమేష్, నిర్మల్‌రావు, రాష్ట్ర జెడ్పీటీసీ సంఘం అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, మండల కాంగ్రెస్ నాయకులు షేక్ కరీం, జోగులపాడు సర్పంచ్ నల్లబెల్లి లింగన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. గురువారం ఉదయం పిండిప్రోలు గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించబడతాయని ప్రజాపంథా మండల కార్యదర్శి కమ్మకమ్మటి నాగేశ్వరరావు, తెలిపారు.

## తహశీల్దార్‌కు సన్మానం

**ముదిగొండ,మార్చి 8, (ప్రభాతవార్త):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక ముదిగొండ తహశీల్దార్ శిరీషకు వాసవి క్లబ్ సభ్యులు శాలువాతో సత్కరించారు. అనంతరం మండల ఆఫీసులో పనిచేస్తున్నటువంటి మహిళా ఉద్యోగులకు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.